నమస్తే తెలంగాణ

వరంగల్

అర్బన్


వాతావరణం
గరిష్ఠం 31°
కనిష్ఠం 15°

మంగళవారం 02, జనవరి 2018 ntnews.com ntwarangal.com పేజీలు : 20

అంగన్‌వాడీ సెంటర్లకు కళ

వివరాలు 13లో

- జిల్లాలో 11 మోడల్ కేంద్రాల ఎంపిక
- ఒక్కోదానికి రూ.3 లక్షల వ్యయం
- రంగులు, బొమ్మలు వేయిస్తున్న అధికారులు





కొత్త వేడుకలు..

కోవెల్లో కోలాహలం..

- ఆలయాల్లో భక్తుల సందడి..
- అంబరాన్నంటిన సంబురాలు
- రుద్రేశ్వరుడికి సామూహిక అభిషేకాలు

- వివరాలు లోపలి పేజీల్లో

- ఇంటింటి ప్రచారంలో ముందడుగు
- 44వ డివిజన్ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న టీఆర్ఎస్
- కాంగ్రెస్, టీడీపీ, వైసీపీ సహ అన్ని పార్టీల మద్దతును కూడగట్టిన ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్
- ఒంటరైన భారతీయ జనతా పార్టీ..?

18

గులాబీ దూకుడు..

గ్రేటర్ వరంగల్ 44 డివిజన్ ఉప ఎన్నికల ప్రచారంలో టీఆర్ఎస్ దూసుకెళ్తోంది.. ఎన్నిక ఏదైనా గెలుపు తెలంగాణ రాష్ట్ర సమితిదే అన్నట్లు నాయకులు ప్రచారం జోరు పెంచారు.. ఇంటింటికీ తిరిగి విస్తృత ప్రచారం చేస్తున్నారు.. పార్టీ అభ్యర్థి అనిశెట్టి సరిత గెలుపును ఖాయం చేసి అభివృద్ధి పథాన్ని ఎంచుకోవాలని డివిజన్ ఓటర్లకు వివరిస్తున్నారు.. కార్పొరేటర్‌గా పదవిలో ఉండగా హత్యకు గురైన అనిశెట్టి మురళి స్థానానికి ఈనెల 9వ తేదీన ఎన్నికలు జరుగబోతున్న విషయం తెలిసిందే.. ఇప్పటికే పార్టీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ కాంగ్రెస్, టీడీపీ, వైసీపీ సహ అన్ని పార్టీల మద్దతు కూడగట్టారు.. కాగా, బీజేపీ నుంచి బరిలో ఉన్న సంతోష్‌రెడ్డి పార్టీలో ఉన్న వైరుధ్యాలతో ఏమేరకు నెట్టుకొస్తారో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

- వరంగల్ ప్రధాన ప్రతినిధి/ నమస్తే తెలంగాణ



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే దాస్యం, తదితరులు(ఫైల్)

ఇక ఓడీఎఫ్ ప్లస్..!

వివరాలు 13లో

- పైలట్ ప్రాజెక్టుగా ఐదు గ్రామాలు..
- డంపింగ్ యార్డులు, ఇంకుడుగుంతలు, శ్మశానవాటికల నిర్మాణం..
- మురుగునీటి శుద్ధీకరణ
- కంపోస్టు ఎరువు తయారీ

డాక్టర్ విశ్వనాథరావు కన్నుమూత



- అమెరికాలో మృతి
- మృతికి పలువురి సంతాపం
- కుటుంబ సభ్యులకు ఓదార్పు
- రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు సోదరుడు

- వివరాలు 3లో

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్

ఐనవోలు, జనవరి 1: విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ర్టానికి పేరుప్రఖ్యాతలు తీసుకురావాలని ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. సోమవారం ఆయన మండలకేంద్రంలోని కసూర్బా గాంధీ విద్యాలయంలో ఆరోగ్య పరిశుభ్రత కిట్లను ఎంపీపీ మార్నేని రవీందర్‌రావుతో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కల్యాణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో అరూరి మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు పాటుపడుతున్నారని, ఇందులో భాగంగానే సుమారుగా 525 గురుకులాలను ప్రారంభించారని గుర్తుచేశారు. 29వ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణను విద్యా ఫలితాల్లో దేశంలోనే మొదటిస్థానంలో నిలపాలనెదే సీఎం కేసీఆర్ ఆశయమని, అందులో భాగంగానే విద్యార్థులకు పాఠశాలల్లో అన్ని రకాల వసతులు కల్పిస్తున్నారని అన్నారు. అలాగే సోమవారం నుంచి రాష్ట్రప్రభుత్వం కొత్త మెనూను అమలు చేస్తుందని గుర్తుచేశారు. గతంలో ఆరోగ్య పరిశుభ్రత కిట్లకు రూ.100ను విద్యార్థుల అకౌంట్లులో జమ చేశారని, ప్రస్తుతం రూ.300 విలువ జేసే 15 రకాల కిట్లను అందిస్తుందన్నారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో ఎంపీపీ మార్నేని రవీందర్‌రావు, సెక్టోరల్ అధికారిణి రమాదేవి, ఎంఈవో సాయిబాబా, ఏఎంసీ చైర్మన్ గుజ్జ సంపత్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు, ఎస్ఎంసీ చైర్మన్ సతీశ్‌కుమార్, వనమాల కనపర్తి స్వప్న, రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ మజ్జిగ జైపాల్, పార్టీ మండల అధ్యక్షుడు సంపత్‌కుమార్, భిక్షపతి, ఉపాధ్యక్షుడు రవీందర్, ఆలయ ధర్మకర్తలు చందర్‌రావు, సోమేశ్వర్, యాకుబ్‌రెడ్డి, కుమారస్వామి, అఖిల భారత యాదవ సంఘం మండల అధ్యక్షుడు రాజు, మండల నాయకులు రంజాన్, వినోద్, సమ్మయ్యా, వెంకన్న, డబ్బా శ్రీను, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి


హసన్‌పర్తి: ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందిస్తున్న జెడ్పీటీసీ

ఘనంగా న్యూఇయర్ వేడుకలు

భీమదేవరపల్లి/ ఎల్కతుర్తి/ కమలాపూర్ /మడికొండ / హసన్‌పర్తి : మండలాల్లో నూతన సంవత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. యువకులు, ప్రజలు 2017కు వీడ్కోలు పలుకుతూ, అర్ధరాత్రి 2018కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. యువతులు తమ ఇళ్ల ముందు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ రంగురంగులతో ముగ్గులు వేశారు. మడికొండ చౌరస్తాలో ఇన్‌స్పెక్టర్ రాపెల్లి సంతోష్ కేక్ కట్ చేశారు. అలాగే రైసింగ్ ఇండియన్ స్కూల్‌లో కరస్పాండెంట్ ఎండీ ఫారూఖ్ ఆధ్వర్యంలో విద్యార్థులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని పలువురు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే అరూరి రమేశ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జెడ్పీటీసీ కొత్తకొండ సుభాష్‌గౌడ్, ఎంపీపీ కొండపాక సుకన్య, రైతు సమన్వయ కమిటీ మండల కన్వీనర్ అంచూరి విజయ్‌కుమార్, టీఆర్ఎస్ నాయకులు బండ జీవన్‌రెడ్డి, కొండపాక రఘు, మణి, శివరాం, వనంరెడ్డి, రత్నాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు. అలాగే హసన్‌పర్తి మండల కేంద్రంలోని బస్టాండులో సోమవారం పేపర్‌బాయ్స్ ఆధ్వర్యంలో కొత్త సంవత్సర వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో పేపర్ ఏజెంట్లు మాటం కిరణ్, వడ్డెపల్లి శ్రీనివాస్, రాజు, సాయిని రాకేశ్, చిరంజీవి, పేపర్ బాయ్స్ కల్యాణ్, నరేందర్, వినయ్, ఆటో, శీలం పెద్దిరాజు, ఆరెల్లి రాజు, ప్రణబ్ తదితరులు పాల్గొన్నారు.


హసన్‌పర్తి: వేడుకలు జరుపుకుంటున్న పేపర్ బాయ్స్

ఈ-పాస్ మిషన్లతోనే విక్రయాలు

కమలాపూర్ : ఈ-పాస్ మిషన్లతోనే విక్రయాలు జరపాలని ఎంపీపీ లక్ష్మణ్‌రావు అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఓ ఫర్టిలైజర్ షాపులో ఆయన ఈపాస్ మిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈపాస్ మిషన్లతో కొనుగోలు చేయడం వల్ల ఎరువుల అమ్మకాల్లో కేంద్రప్రభుత్వ నగదు బదిలీ పథకం అమలవుతుందని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నవీన్‌కుమార్, సర్పంచ్ సమ్మయ్యా, ఎంపీటీసీ రమేశ్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాట్ల రమేశ్, నాయకులు సాంబరావు, మండల వ్యవసాయాధికారి రాజ్‌కుమార్, ఏఈవో వినయ్, ఫర్టిలైజర్స్ మండల డీలర్ల అధ్యక్షుడు సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.


కమలాపూర్ : ఈ-పాస్ మిషన్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ లక్ష్మణ్‌రావు

ధర్మసాగర్‌లో ప్రారంభించిన ఎంపీపీ

ధర్మసాగర్: మండలకేంద్రంలోని మన గ్రోమోర్ కేంద్రంలో ఎంపీపీ వల్లపురెడ్డి లక్ష్మీరమణారెడ్డి ఈ పాస్‌మిషన్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏవో ఎల్ పద్మ, ఏఈవో ఆశాదీప్, గ్రామ రైతుల సమన్వయ కమిటీ సభ్యుడు రేమిడి మహేందర్‌రెడ్డి, వార్డుసభ్యులు దయాకర్, బండ మాధవరెడ్డి, రాజిరెడ్డి, ఆవుల కుమార్, చిన్ని, డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తిలో ప్రారంభించిన ఏవో

ఎల్కతుర్తి: ఎల్కతుర్తిలోని ఎరువుల దుకాణంలో ఈ పాస్ మిషన్‌ను ఏవో లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఆయన వెంట ఏఈవోలు రాజు, కల్యాణి, అఖి ఉన్నారు.

ఘనంగా అయ్యప్ప నగర సంకీర్తన

హసన్‌పర్తి: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని మండలకేంద్రంలో అయ్యప్పస్వాములు సోమవారం నగర సంకీర్తన నిర్వహించారు. అయ్యప్ప చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు. అయ్యప్ప మాలధారణులు భక్తీగీతాలతో పేటతుల్లి ఆడుతూ పాటలు పాడుతూ శరణుఘోష చేశారు. కార్యక్రమంలో భిక్షపతి, భాస్కర్, చారి, సతీత్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.


నగర సంకీర్తనలో అయ్యప్ప మాలధారులు

యేసు మార్గంలో నడుచుకోవాలి

పలు చర్చిల్లో నూతన సంవత్సర వేడుకలు

ధర్మసాగర్: యేసు మార్గంలో నడుచుకోవాలని ధర్మసాగర్ పునీత అంతోనివారి దేవాలయ విచారణ గురువు మారపెల్లి ప్రవీణ్ అన్నారు. మండలకేంద్రంలోని రోమన్ క్యాతలిక్ దేవాలయంలో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, దివ్వబలి పూజను సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులనుద్ధేశించి ఆయన ప్రసంగించారు. యేసు మార్గం అనుసరణీయమని, ప్రతి ఒక్కరూ యేసు చూపిన మార్గంలో నడుచుకోవాలని సూచించారు. నూతన సంవత్సరంలో దేవుడి అనుగ్రహంతో చేసే పనుల్లో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం చిన్నారులతో న్యూ ఇయర్ కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో మల్కాపూర్ విచారణ గురువు గంగారపు నవీన్, పంతులు కమలాకర్, ఎలీయా, సుదర్శన్, దయాకర్, ప్రేమ్, యాదగిరి, విల్సన్, సదానందం, సిస్టర్లు, భక్తులు పాల్గొన్నారు. కాగా పెద్దపెండ్యాల కరుణాపురం క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరంలో సంగాల పాల్సన్‌రాజ్, గోపు జయప్రకాశ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వేలేరు మండలకేంద్రంలో ఫాదర్, కాసు శౌరీరెడ్డి దివ్వబలి పూజను సమర్పించారు.

కస్తూర్బాలో నూతన మెనూ ప్రారంభం

ఎల్కతుర్తి: రాష్ట్రప్రభుత్వం కస్తూర్బా పాఠశాలల్లో నూతనంగా ప్రవేశపెట్టిన మెనూను సోమవారం ఎల్కతుర్తి కసూర్బా పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ అనితాదేవి ప్రారంభించారు. నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజు నెయ్యి, వారానికి నాలుగు రోజులు గుడ్లు, వారంలో 6 రోజులు పండ్లు, నెలకు 4రోజులు చికెన్, 2సార్లు మటన్, ప్రతిరోజు మొలకలు, ఉదయం, సాయంత్రం టీ, ప్రతి రోజు సాయంత్రం ఉడకబెట్టిన బొబ్బెర్లు, పెసర్లు, శనగలు అందించనున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన్ మహేందర్‌రెడ్డి, ఈవో

క్యాలెండర్ ఆవిష్కరణ

భీమదేవరపల్లి: వీరభద్రస్వామి(కుమ్మర్లు) అభివృద్ధి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆలయంలో ఆలయ చైర్మన్ మార్పాటి మహేందర్‌రెడ్డి, ఈవో దేవరాజు హరిప్రకాశ్‌రావు ఆవిష్కరించారు. కడిపికొండ గ్రామానికి చెందిన కుమ్మరులు స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో వీరబోనం చేయడం ఆనవాయితి. ఇందులో భాగంగా ఆలయంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దామెరుప్పుల కోటేశ్వర్, నాయకులు మల్లయ్యా, కొమురయ్యా, భద్రయ్యా, సాంబయ్యా, రవి, వెంకటస్వామి, శంకరయ్యా, వెంకట్రాజం, మంకయ్యా పాల్గొన్నారు.

నూతన కమిటీ నియామకం

కమలాపూర్ : మండలకేంద్రంలో నూతనంగా నిర్మించనున్న అయ్యప్ప ఆలయానికి, నిత్యాన్నదానికి కమిటీని ఎన్నుకున్నారు. సోమవారం కమలాపూర్ రామాలయంలో శ్రీ ధర్మశాస్త్ర సేవా సమితి అయ్యప్ప సేవకుల సమావేశం ఆ సమితి అధ్యక్షుడు పెరుమాండ్ల సమ్మయ్యా, గౌరవాధ్యక్షుడు ఇందుర్తి జానకి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడుగా ఈటల భద్రయ్యా, చైర్మన్‌గా సింగిరికొండ యుగేందర్, ప్రధాన కార్యదర్శిగా నేరెళ్ల అశోక్, ఉపాధ్యక్షులుగా విజయగిరి చంద్రసేనాచారి, పల్లె నరేందర్‌రెడ్డి, కోశాధికారిగా రామగిరి శ్రీధర్, సమన్వయ కర్తగా జడల సాంబయ్యా, అన్నదాన కమిటీ చైర్మన్‌గా పబ్బు ఎల్లాగౌడ్, కార్యవర్గ సభ్యులుగా మాటేటి రాజేశం, జక్కు కృష్ణమూర్తి, చల్లూరి రమేశ్, ఎడ్ల రాము ఎన్నికయ్యారు.

ఎలక్ట్రీషియన్ యూనియన్ ములుకనూరు కమిటీ నియామకం

భీమదేవరపల్లి: వీరభద్ర ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ యూనియన్ ములుకనూరు కమిటీని సోమవారం గ్రామంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తేలు వీరయ్యా, ఉపాధ్యక్షుడిగా కాలేరు శంకరయ్యా, కార్యదర్శిగా తూముల రాజమౌళి, కోశాధికారిగా నాగేశ్వర్‌రావు, సభ్యులుగా లింగయ్యా, శ్రీనివాస్, భిక్షపతి, గడిపె కనుకయ్యా, స్వామి, సురేష్ ఎన్నికయ్యారు.

నేతకాని కులస్తుల సమావేశం

ఎల్కతుర్తి: భీమ్ కొరెగావ్ యుద్ధం జరిగి జనవరి 1న 200 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం ఎల్కతుర్తిలో తెలంగాణ మహర్ నేతకాని కులహక్కుల పరిరక్షణ సమితి సమావేశం మండల అధ్యక్షుడు గొలిపెల్లి రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామెర లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశంలో నాయకులు గొల్లె మహేందర్, పైడయ్యా, జనగాని కరుణాకర్, సారయ్యా, కొమురయ్యా, దీపక్, సాహు తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నేతకాని కులస్తులు

తొలితరం వైద్యుడు విశ్వనాథరావు కన్నుమూత



అమెరికాలో మృతి.. రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావుకు సోదరుడు.. పలువురి సంతాపం

మడికొండ/ కాజీపేట, జనవరి01: ఓరుగల్లు తొలితరం వైద్యుడు డాక్టర్ వొడితెల విశ్వనాథరావు కన్నుమూశారు. పూర్వ కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం సింగాపురంలో ఆయన పుట్టినా కార్యక్షేత్రం, సేవాశిబిరం వరంగల్లే. రాజ్యసభ సభ్యులు, మాజీ మంత్రి కెప్టెన్ వొడితెల లక్ష్మీకాంతారావు సోదరుడిగా అందరికీ చిరపరచితులే. సింగాపురం రాజేశ్వర్‌రావు చిన్నతమ్ముడిగానే కాకుండా మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు కుటుంబంతో బంధుత్వం ఉంది. డాక్టర్ విశ్వనాథరావుకు ఇద్దరు అక్కలు, ఇద్దరు అన్నలు. రాజకీయంగా పేరున్న కుటుంబంలో ఉన్నా ఏనాడూ ఆయన వాటిని తన కార్యాచరణలో ఉపయోగించుకునేవాడు కాదని స్థానికులు ఆయన వ్యక్తిత్వాన్ని గుర్తుచేసుకుంటున్నారు. భారత కాలమానం ప్రకారం సోమవారం మధ్నాహ్నం మూడు గంటల ప్రాంతంలో ఆయన అమెరికాలో కన్నుమూశారు. కొద్దిరోజులుగా ఆయన క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. కొడుకు, కూతురు, కోడలు, అ ల్లుడు నలుగురు డాక్టర్లే కావడం విశేషం. డాక్టర్ విశ్వనాథరావు సతీమణి సులోచన బోటనీ ప్రొఫెసర్‌గా ఉన్నారు. ఆయన మ రణంపై ఓరుగల్లు వైద్యలోకం తీవ్ర దిగ్భ్రాంతికి లోనైంది. డాక్టర్ విశ్వనాథరావు అన్న కొడుకు వొడితెల సతీశ్‌కుమార్ ప్రస్తుతం హుస్నాబాద్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. తమ్ముడి మరణవార్త విన్న ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతారావు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. వార్త తెలిసిన వెంటనే సతీమణి సరోజనాదేవితో కలిసి ఆయన హుటాహుటిన ఢిల్లీ నుంచి బయలుదేరారు.

కాజీపేటలో ఐదు దశాబ్దాల వైద్యులు

కాజీపేటలో 1970లో తొలి క్లినిక్‌ను, నర్సింగ్‌హోంను స్థాపించి రోగులకు ఆత్మబంధువుగా ఆయన చిరకాలంలోనే పేరు ప్రఖ్యాతలు గడించారు. ఇవ్వాళ వరంగల్, హన్మకొండ, కాజీపేట మూడు పట్టణాల్లో ప్రారంభమైన అనేక హాస్పిటళ్ల స్థాపనలో ఆయన కీలకపాత్ర పోషించారు. డాక్టర్ విశ్వనాథరావు కేవలం వైద్యుడిగా మాత్రమే ఆయన కాజీపేటలో పేరు తెచ్చుకోవడమే కాకుండా సామాజిక సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకైన భాగస్వామిగా ఉన్నారు. వరంగల్ మహానగరంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో, ధార్మిక సేవా కార్యక్రమాల్లో తనదైన పాత్ర పోషించి మార్గదర్శనం చేశారు. దాదాపు ఐదు దశాబ్దాలుగా ఇల్లిల్లూ డాక్టర్ విశ్వనాథరావును తమ ఇంటిపెద్దదిక్కుగా భావించేవారంటే అతిశయోక్తికాదు. కాజీపేటలో ఆయన ప్రాక్టీస్ మొదలుపెట్టినప్పటి నుంచి ఇప్పటి దాకా దాదాపు ఐదు దశాబ్దాల కాలంపాటు తన దగ్గరికొచ్చిన ప్రతీవ్యక్తి కేస్‌షీట్స్, ఆరోగ్య సమస్యలన్నీ ఆయన రికార్డు చేశారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకైన పాత్ర

డాక్టర్ విశ్వనాథరావు కేవలం వైద్య పరంగానే కాకుండా అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించారు. మహానగరంలో గణేశ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు విస్తృత కార్యాచరణ రూపొందించిన అతికొద్ది మందిలో ఆయన అగ్రగణ్యుడు. అంతేకాకుండా విశ్వహిందూ పరిషత్‌కు సుదీర్ఘకాలంపాటు సేవలందించారు. చాలాకాలం ఆయన పూర్వ వరంగల్ జిల్లాకు అధ్యక్షుడిగా పనిచేశారు. బ్రహ్మణ పరిషత్ కార్యకలాపాల్లోనూ ఆయన చురుకైన భాగస్వామి. వరంగల్ మూడు పట్టణాల్లో ఏ ఆధ్యాత్మిక స్వామీజీ, గురూజీలు వచ్చినా కచ్చితంగా రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు ఇంటికి, కాజీపేటలో డాక్టర్ విశ్వనాథరావు ఇంటికి వెళ్లాల్సిందే అన్నంతగా పరిస్థితులు ఉత్పన్నం కావడానికి వారి సేవానిరతికి నిదర్శనమని కాజీపేటవాసులు గుర్తుచేసుకుంటున్నారు. డాక్టర్ విశ్వనాథరావు రెడ్‌క్రాస్ సభ్యుడిగా అనేక సేవాకార్యక్రమాలను రూపొందించడంలో కీలకపాత్ర పోషించేవారు.

శోకసముద్రంలో..

డాక్టర్ విశ్వనాథరావు మరణించారన్న విషయం తెలుసుకొని కుటుంబసభ్యులు, బంధువులే కాకుండా కాజీపేట పట్టణం, దాని చుట్టుపక్కలనున్న దాదాపు 20, 25 గ్రామాల ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. 'మా డాక్టర్‌సాబ్' పోయిండా అంటూ ఆయన స్థాపించిన రవి నర్సింగ్‌హోంకు బారులు తీరారు. మరోవైపు ఢిల్లీలో ఉన్న అన్న కెప్టెన్ లక్ష్మీకాంతారావు, వదిన సరోజనాదేవి హుటాహుటిన ఇక్కడికి బయలుదేరారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ కాజీపేటకు చేరుకొని కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇస్తున్నారు. నగరంలోని పలువురు వైద్యులు, సామాజిక సేవాకార్యకర్తలు, ఆధ్యాత్మిక, బ్రాహ్మణ పరిషత్ నాయకులు, సాహితీవేత్తలు డాక్టర్ విశ్వనాథరావు ఇంటికి వెళ్లి వారి కుటుంబీకులను బంధువుల్ని పరామర్శిస్తున్నారు. వారిలో కాళోజీ ఫౌండేషన్ అధ్యక్షుడు నాగిళ్ల రామశాస్త్రి, కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్ వంటి పలువురు ప్రముఖులు ఉన్నారు. డాక్టర్ విశ్వనాథరావు అమెరికాలో మృతి చెందడంతో ఆయన భౌతికఖాయం నగరానికి చేరుకోవడానికి రెండు రోజులు పట్టొచ్చని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ ఈ సందర్భంగా వెల్లడించారు.

విశ్వనాథరావు బయోడేటా

పుట్టిన రోజు: 8మే 1943
స్వగ్రామం: సింగాపురం, హుజురాబాద్, కరీంనగర్ జిల్లా
తల్లిదండ్రులు: కీ.శే.కమలాబాయి, కీ.శే.శ్రీనివాసరావు
సోదరీ, సోదరులు: మాజీ ఎంపీ, స్వర్గీయ వొడితల రాజేశ్వర్‌రావు, ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ వీ కాంతారావు, విమలాబాయి, స్వర్గీయ ఈశ్వరీబాయి
సంతానం: కుమారుడు డాక్టర్ పవన్‌కుమార్, కోడలు డాక్టర్ సుష్మిత, కుమార్తె డాక్టర్ లలిత, అల్లుడు డాక్టర్ నరసింహారావు(అమెరికా)

ప్రాథమిక, ఉన్నత విద్యాభ్యాసం హన్మకొండలో..

- ఫిబ్రవరి 1969లో తన మేనమామ కుమార్తె అయిన ప్రొఫెసర్ సులోచనతో వివాహం
- 1969లో వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో వైద్యవిద్యను పూర్తి చేశారు.
- 1970లో కాజీపేటలో మొట్టమొదటి సారిగా రవి నర్సింగ్‌హోంను స్థాపించి విశిష్ట సేవలందించారు.
- విశ్వ హిందూ పరిషత్తు జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు.
- వరంగల్ గణపతి నవరాత్రి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడిగా సేవలందించారు.
- ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు.
- మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావుకు ఈయనకు బాబాయి.
- కిట్స్ వరంగల్, కిట్స్ రాంటెక్, కిట్స్ సింగాపురం, వరంగల్ పబ్లిక్ స్కూల్, వొడితల ఎడ్యుకేషన్ సొసైటీ, ఏకశిల ఎడ్యుకేషన్ సొసైటీలో డైరెక్టర్‌గా ఉన్నారు.
- స్వర్గీయ సద్గురు శివానందమూర్తి ప్రియశిష్యులు
- అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. వందల కొద్ది మెడికల్ క్యాంపులను నిర్వహించి ప్రజలకు సేవ చేశారు.
- కొద్ది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ అమెరికా మిచ్చిగాన్‌లోని దవాఖానలో చికిత్స పొందుతూ భారత కాలమానం ప్రకారం సోమవారం(01.01.2018) మధ్యాహ్నం 2.45గంటలకు మరణించారు.

నివాళులర్పించిన ప్రముఖులు

డాక్టర్ విశ్వనాథరావు మృతి చెందారన్న సమాచారం తెలుసుకున్న పలువురు ప్రముఖులు కాజీపేటలోని ఆయన నివాసానికి చేరుకున్నారు. విశ్వనాథరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారిలో హుజురాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు మాందాడి సత్యనారాయణ, మార్తినేని ధర్మారావు, మాజీ డీఎంహెచ్‌వో సాంబశివరావు, వైద్యులు సోమ మాధవరావు, తిరుపతిరెడ్డి, గోరి, రామకృష్ణ, వీఎంఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రదీప్‌రావు, బాలకిషన్‌రావు, కార్పొరేటర్ జక్కుల రమారవీందర్, మాజీ కార్పొరేటర్లు రావుల సదానందం, నార్లగిరి రామలింగంతో పాటు జిల్లాలోని ప్రముఖ వైద్యులు తదితరులున్నారు.



డాక్టర్ విశ్వనాథరావు ఇంట్లో విషాదఛాయలు



విశ్వనాథరావు కొడుకును ఓదార్చుతున్న ఎమ్మెల్యే



డాక్టర్ విశ్వనాథరావు కుటుంబం (ఫైల్)

సినిమాకు డబ్బులివ్వలేదని..

బాలిక ఆత్మహత్య.. రాయపర్తి మండలం కొత్తూరు శివారు ఏకేతండాలో విషాదం

ఎంజీఎం: సినిమాకు డబ్బులడిగితే ఇవ్వలేదని మనస్తాపం చెంది బాలిక ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన వరంగల్ రూరల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు శివారు ఏకేతండాలో సోమవారం జరిగింది. ఎంజీఎం ఔట్ పోస్టుపోలీసులు, మృతురాలి బంధువుల కథనం ప్రకారం.. గుగులోతు కైక యాకూబ్ దంపతులకు ఇద్దరు కుమారులు, కూతురు శిరీష(14) ఉంది. వర్ధన్నపేటలోని గిరిజన హాస్టల్‌లో 7వ తరగతి చదువుతోంది. ఇటీవల సెలవులు రావడంతో నాలుగు రోజుల క్రితమే కూతురు శిరీషను తల్లి కైక ఇంటికి తీసుకొచ్చింది. ఈ క్రమంలో ఆదివారం రోజున నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని ఆడిపాడింది. సోమవారం సినిమాకు వెళ్తానని తనకు డబ్బులు కావాలని తల్లిదండ్రులను కోరగా అందుకు వారు నిరాకరించి బాలికపై కోపం చేశారు. దీంతో మనస్తాపం చెందిన శిరీష వెంటనే ఇంట్లోకెళ్లి పురుగుల మందు తాగింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే బాలికను తొలుత వర్ధన్నపేటలోని దవాఖానకు, అక్కడి వైద్యుల సూచన మేరకు ఎంజీఎం వైద్యశాలకు తరలించారు. అత్యవసర చికిత్సా విభాగంలోని వైద్యులు బాలికను పరీక్షలను నిర్వహించారు. పరిస్థితి విషమించి శిరీష అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఒక్కగానొక్క కూతురు చనిపోయిందన్న విషయం తెలిసి బాలిక తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. బంధువుల రోదనలతో ఎంజీఎం మార్చ్యురీ ప్రాంగణం దద్దరిల్లిపోయింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



బాలిక శిరీష మృతదేహం

24గంటల విద్యుత్ చరిత్రాత్మకం

ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టికి నిదర్శనం: ఎన్పీడీసీఎల్ సీఎండీ గోపాల్‌రావు

వరంగల్ సబర్బన్, నమస్తే తెలంగాణ: కేవలం మూడున్నరేళ్లలోనే విద్యుత్ సరఫరా విషయంలో అద్భుత ప్రగతిని సాధించామని ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు అన్నారు. నూతన సంవత్సర కానుకగా వ్యవసాయానికి 24గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా ప్రారంభించిన నేపథ్యంలో ఎన్పీడీసీఎల్ అధికారుల బృందం సీఎండీతో పాటు, డైరెక్టర్ వెంకటేశ్వర్‌రావులను కలిసి ప్రత్యేకంగా పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ నేడు తెలంగాణ చరిత్రలోనే చిరస్థాయిలో నిలిచిపోయే రోజని సంతోషం వ్యక్తం చేశారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను అందించడం ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్ దీక్ష, పట్టుదల అనితర సాధ్యమని కొనియాడారు. అనతి కాలంలోనే ఈ ఘనత సాధించడానికి సహకరించిన సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ చారిత్రక ఘట్టంలో పాలు పంచుకోవడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. 9 గంటల విద్యుత్ సరఫరాలో అత్యధిక డిమాండ్ 2వేల 629 మెగావాట్ల విద్యుత్ వినియోగం కాగా 43.5మిలియన్ యూనిట్లు నమోదయినట్లు వివరించారు. ఈ రోజు 24 గంటల విద్యుత్ ఇస్తే 2వేల 935 మెగావాట్ల డిమాండ్ నమోదైనట్లుగా వెల్లడించారు. 24 గంటల్లో 56 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం నమోదు కావచ్చని అంచనా వేశారు. ముఖ్యమంత్రి సంస్థకు 3వేల246 కొత్త పోస్టులను మంజూరు చేయడం జరిగిందని గుర్తుచేశారు. ప్రతీ ఉద్యోగి తమ హెడ్‌క్వార్టర్‌లో ఉండి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా సూచించారు. కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను తక్షణమే మంజూరు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా మిషన్ భగీరథ విద్యుత్ లైన్ల పనులను సకాలంలో పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎండీని కలిసిన వారిలో సంధ్యారాణి, అశోక్‌కుమార్, మధుసూదన్, సదర్‌లాల్, నార్ల యాదగిరి, వెంకటరమణ, తిరుమల్‌రావు,గౌతం రెడ్డి, విజేందర్‌రెడ్డి, ఉద్యోగులు తదితరులున్నారు.



సీఎండీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

ఎరువుల కొనుగోలుకు ఆధార్ తప్పనిసరి

ఈ పాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు: పీఏసీఎస్ చైర్మన్ జనార్దన్



ఈ పాస్ బిల్లుతో కొన్న సరుకులను అందజేస్తున్న కేడల జనార్దన్, ఏవో

కరీమాబాద్, జనవరి01: ఎరువుల నుకొనుగోలు చేసే రైతులు తమ తమ ఆ ధార్‌కార్డులను తప్పనిసరిగా తీసుకురావాలని ఖిలావరంగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం చైర్మన్ కేడల జనార్దన్ సూచించారు. ఫోర్టురోడ్డులోని ఖిలావరంగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం కార్యాలయంలో ప్రభుత్వం ఇటీవల అందజేసిన ఈ పాస్ మిషన్ ద్వారా చే పట్టిన ఎరువుల అమ్మకాలను ఆయన సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా కేడల జనార్దన్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అందించే సబ్సిడీ ఎరువుల అమ్మకాలను కేవలం ఈ పాస్ మిషన్ ద్వారానే చేపడతామన్నారు. విషయాన్ని రైతులు గమనించాలన్నారు. ప్రభుత్వం రైతులకు మేలు చేసేందుకే ఈ-పాస్ మిషన్ అందుబాటులోకి తెచ్చారన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పాటుపడుతోందన్నారు. ఈ పాస్ మిషన్‌తో ఎరువులను కొనుగోలు చేయడం వల్ల రైతు భూమి ఎంత? ఏ మేరకు ఎరువులను కొన్నాడు? తదితర విషయాలు తెలుస్తాయన్నారు. తద్వారా రైతులు ఎంత మోతాదులో ఎరువు వాడుతున్నారో తెలుస్తుందన్నారు. దీంతో అధికారుల సహకారంతో ఎరువుల వాడకం, పంట పెట్టుబడులను తగ్గించి భూసారం పెంచుకోవచ్చన్నారు. రెండ్రోజుల్లో ఖిలావరంగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలో భూసార పరీక్ష యంత్రాలను ప్రారంభించనున్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుల అభివృద్ధి కోసం అన్ని రకాల చర్యలను తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఏవో విజ్ఞాన్, ఏఈవో సుధాకర్, డైరెక్టర్లు బండి బాబురావు, కొప్పుల శ్రీనివాస్, సీఈవో మైదం కుమారస్వామి, దేవేందర్, ఈదుల భిక్షపతి, రైతులు పాల్గొన్నారు.



బెల్ట్ టెస్ట్‌లో పోటీపడుతున్న విద్యార్థులు

కరాటే బెల్ట్‌ల ప్రదానం

వరంగల్‌చౌరస్తా, జనవరి01: వరంగల్ జేపీఎన్ రోడ్‌లోని మహబూబియా ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం కిక్‌పంచ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో బెల్ట్‌టెస్ట్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాయిని రాజేందర్‌రెడ్డి హాజరై విజేతలకు బెల్ట్‌లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో మహబూబియా ఉన్నత పాఠశాల పాలకమండలి కార్యదర్శి విజయభాస్కర్‌రావు, శ్రీను, మైనార్టీ ప్రెసిడెంట్ అయూబ్‌పాషా, మాజీ కార్పొరేటర్ మహమూద్, కరాటే మాస్టర్ చంద్రశేఖర్, సీనియర్ విద్యార్థులు ఖాజా, రియాజ్, నవీన్, యాకూబ్‌పాషా పాల్గొన్నారు.

'ఇగ్నో'లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మట్టెవాడ, జనవరి01: ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ(ఇగ్నో)లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఇగ్నో వరంగల్ స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ ఎస్వీ రమణారెడ్డి, ఎల్బీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణడీ హెచ్‌రావు తెలిపారు. ఈ నెల 31లోగా ఆన్‌లైన్ ద్వారా సర్టిఫికెట్, డిప్లమా, పీజీ డిప్లమా, డిగ్రీ, పీజీ కోర్సుల్లో అడ్మిషన్లు పొందవచ్చనని వివరించారు. పౌల్ట్రీఫామింగ్, జియో ఇన్ఫర్మాటిక్స్, అర్బన్ ప్లానింగ్, రూరల్ డెవలప్‌మెంట్, న్యూట్రీషియన్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ తదితర ఉపాధి కోర్సులను అందిస్తున్నట్లు తెలిపారు. www.ignou.ac.in సైట్‌ను సందర్శించి ప్రవేశాలు పొందవచ్చని వివరించారు. వివరాలకు 98493 81085 నంబర్లను సంప్రదించాలని వారు సూచించారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా శివకుమార్

కరీమాబాద్, జనవరి01: తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కరీమాబాద్‌కు చెందిన మద్దూరి శివ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర నేతల చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్, రాష్ట్ర అధికార ప్రతినిధి భరత్‌కుమార్, కొండా దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

దుప్పట్ల పంపిణీ

మిల్స్‌కాలనీ: టీఆర్‌ఎస్ నాయకుడు గోపాల నవీన్‌రాజు జన్మదినాన్ని పురస్కరించుకొని ఓ-సిటీ మిషనరీస్ ఆఫ్ చారిటీ ట్రస్టు మదర్ థెరిస్సా హోమ్ మానసిక వికలాంగులకు నవీన్‌రాజుసేన సభ్యులు దుప్పట్లను సోమవారం పంపిణీ చేశారు. రైల్వేస్టేషన్‌లో వృద్ధులకు దుప్పట్లు, ఎంజీఎం రోగులకు పండ్లు అందజేశారు. కార్యక్రమంలో కిష్టయ్య, సురేష్, శ్రీకాంత్, క్రాంతి, రాజు, సురేందర్, చంద్రమోహన్ పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లుకు సన్మానం

పోచమ్మమైదాన్: జ్యోతిరావు పూలే అవార్డును అందుకున్న చిప్ప వెంకటేశ్వర్లును కొత్తవాడలోని భీష్మ యూత్ అసోసియేషన్ సభ్యులు సోమవారం సన్మానించారు. జనవరి ఒకటో తేదీని శౌర్య దివస్‌గా నిర్వహించుకుంటున్న నేపథ్యంలో శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రవి, యూత్‌సభ్యులు బతుకమ్మ శ్రీధర్, కృష్ణ, సనత్, వేనం అరుణ్, నవీన్, రాము, నగేష్, విక్కీ, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో లోటస్ ఫ్రెండ్స్ సొసైటీ..



మాట్లాడుతున్న విశ్రాంత ఆర్‌ఎంవో మోహన్‌రావు

పోచమ్మమైదాన్, జనవరి01: సామాజిక సేవలో లోటస్ ఫ్రెండ్స్ సొసైటీ ఎదుట ఉంటూ అనేక సేవా కార్యకమాలను చేపట్టడం అభినందనీయమని ఎంజీఎం విశ్రాంత ఆర్‌ఎంవో డాక్టర్ బందెల మోహన్‌రావు అన్నారు. వరంగల్ డాక్టర్స్‌కాలనీ-2లోని కమ్యూనిటీ హాల్‌లో వేల్పుగొండ రవీందర్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సమావేశంలో సొసైటీ సలహాదారుడిగా డాక్టర్ మోహన్‌రావు పాల్గొని మాట్లాడారు. మిత్రులతో కలిసి ఏర్పాటు చేసిన సొసైటీ రెండేళ్ల కాలంలో పేదలకు ఉపయోగపడే సేవలను అందించిందని అన్నారు. సొసైటీలో వచ్చిన లాభాల్లో సగం సేవా కార్యక్రమాలకు కేటాయించడం ఇతర సంఘాలకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. పేదలను ఆరోగ్యపరంగా ఆదుకునేందుకు ఉచితంగా మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు, నేత్రదానం, అవయవదానానికి ముందుకు రావాలని సూచించారు. ఎంజీఎంతో పాటు ఐఎంఎ, ప్రైవేట్ నర్సింగ్ అసోసియేషన్ సేవలను కూడా ఉపయోగించుకుని స్లమ్ ఏరియాల్లో వైద్యశిబిరాల ఏర్పాటుకు సహకరిస్తానని అన్నారు. పరపతి సంఘాలు ఆర్థికపరమే కాకుండా సభ్యులకు అండగా నిలుస్తున్నాయని వివరించారు. సమావేశంలో జూలూరి సదానందం, జగదీశ్వర్, పెద్ది నవీన్‌కుమార్, రేణుకుంట్ల రామస్వామి, పెనుగొండ హరినాథ్, అడ్ల రాజేంద్రం, కందిగట్ల సూరయ్య, తౌటం గోపి, పోకల వెంకటరమణ, చిలుపూరి కృష్ణ, దు బ్బాక రవీందర్, శంకోజు వినయ్ పాల్గొన్నారు.

టీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ అభినవ్, విద్యార్థులు

మట్టెవాడ, జనవరి01: టెక్నికల్ స్టూడెంట్స్ ఫెడరేషన్(టిఎస్‌ఎఫ్) ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర ప్యాకెట్ క్యాలెండర్‌ను వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బూరం అభినవ్ సోమవారం ఆవిష్కరించారు. కళాశాలలో టీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. టీఎస్ఎఫ్ వ్యవస్థాపకుడు మేకల అక్షయ్‌కుమార్ ఆధ్వర్యంలో సాగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యదర్శులు అజ్మీరా ఝాన్సీ, శెట్టిపెల్లి సౌమ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ప్రణయ్, మహిళా పాలిటెక్నిక్ టీఎస్ఎఫ్ సభ్యులు సుచరిత, కీర్తన, జాగృతి, కో ఎడ్ పాలిటెక్నిక్ టీఎస్ఎఫ్ కమిటీ సభ్యులు మధు, భూమేష్, శ్రీవిద్య, గౌతమి, రాజారాం, నిఖిల్, ప్రేమ్‌సాయ్, రవితేజ, లవణ్, మధూకర్, మనీష, మహిళా వృత్తి విద్యాకళాశాల టీఎస్ఎఫ్ ప్రతినిధులు మానస, అంజలీ, నవ్య తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో..

మిల్స్‌కాలనీ: గ్రేటర్ పరిధిలోని 4వడివిజన్ తూర్పుకోటలో సోమవారం శ్రీవెంకటేశ్వర గృహనిర్మాణ కార్మిక సంఘం క్యాలెండర్‌ను ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు, స్థానిక టీఆర్ఎస్ నేత బిల్ల శ్రీకాంత్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు సిరబోయిన ఎల్లయ్య, జెటబోయిన జనార్దన్, సిరబోయిన ప్రభాకర్, సిరబోయిన సుధాకర్, మొద్దు గోవర్ధన్, జెటబోయిన నర్సయ్య, మేకల కృష్ణ, సూరయ్య, రవి, రాజు, బంగారు శ్రీను, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్ పాలసీ ప్రకటనపై హర్షం



కేక్‌ను కట్ చేస్తున్న టీటీడీపీ నాయకులు

వరంగల్‌చౌరస్తా, జనవరి01: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ట్రాన్స్ జెండర్స్ కోసం పాలసీని ప్రకటించడంపై టీటీడీపీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. వరంగల్ హెడ్ పోస్టాఫీస్ జంక్షన్‌లో కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్లకు ఎన్నికల్లో పోటీ చేసే హక్కును, విద్యా, ఉపాధి రంగాల్లో వివక్ష చూపొద్దని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. 18ఏళ్లు నిండిన వారికి రూ. 1500 పింఛన్ అందించాలని నిర్ణయించడంతో 43769 మందికి లబ్ధి చేకూరనుందన్నారు. కార్యక్రమంలో శరత్‌బాబు, నర్సింహ, సుదర్శన్, టీటీడీపీ నేతలు అజ య్, రాజు, సంపత్, అరుణ్‌కుమార్, శ్రీకాంత్, కుమార్, పోలెపాక దయాకర్ పాల్గొన్నారు.



బోనులో చిక్కుకున్న కోతులను పరిశీలిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

కార్పొరేషన్ ఆధ్వర్యంలో కోతుల పట్టివేత

పోచమ్మమైదాన్, జనవరి01: నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న కోతులను మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పట్టుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు దశలవారీగా సఫలమవుతున్నాయి. కార్పొరేషన్ తరుపున బాధ్యత తీసుకున్న కాంట్రాక్టర్ తనకు కేటాయించిన ప్రాంతాల్లో కోతులను పట్టుకుని బోనులో వేయించారు. అదే క్రమంలో కేఎంసీ ఆవరణలో చాలా రోజుల నుంచి కోతుల బెడద తీవ్రంగా ఉండేది. ఈ నేపథ్యంలో సోమవారం కేఎంసీ వెనకభాగాన తిరుగుతున్న 56 కోతులను బోనులో పట్టుకుని తరలించారు. అక్కడ ఉన్న కోతులను పట్టుకోవడానికి స్థానిక టీఆర్ఎస్ నాయకులు యెలుగం సత్యనారాయణ, నంభి మురళీ సహకారం అందించారు. అలాగే అండర్‌బ్రిడ్జి, కాజీపేట ప్రాంతాల్లో కూడాకోతులను పట్టుకున్నట్లు కార్పొరేషన్ ఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి తెలిపారు.



శ్రీనివాస్‌కు ఆర్థిక సహాయం అందజేస్తున్న సభ్యులు

ఆర్థిక సాయం అందజేత

వరంగల్ చౌరస్తా, జనవరి01: అగ్నిప్రమాదం సంభవించిన మూలంగా తీవ్రంగా నష్టపోయిన ఉమామహేశ్వర ఫర్నీచర్ వర్క్స్ యజమాని శ్రీనివాస్‌కు వరంగల్ జిల్లా ఫర్నీచర్ మర్చంట్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందజేసి ఔదార్యం చాటుకున్నారు. వరంగల్ గిర్మాజీపేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యక్షుడు సతీశ్ మాట్లాడుతూ షార్ట్ సర్క్యూట్ వల్ల షాపు దగ్ధమై నష్టపోయిన శ్రీనివాస్‌కు తమ సానుభూతిని తెలిపారు. సభ్యులు అందించిన రూ.61వేలను అందజేశారు. బాధితుడికి అండగా ఉంటామని వివరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి వేణు గోపాల్, కోశాధికారి శ్రీనాథ్, సభ్యులు పాండురంగం, వంశీ, రాజ్ కుమార్, శ్రీకృష్ణ, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.


కాశీవిశ్వేశ్వరుడికి క్షీరాభిషేకం చేస్తున్న భక్తులు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కాశీబుగ్గ, జనవరి01: ప్రసిద్ధిగాంచిన శ్రీకాశీవిశ్వేశర దేవాలయంలో పుష్యమాస చతుర్ధశి పౌర్ణమి ధనుర్మాసాన్ని పురస్కరించుకొని సోమవారం తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహన్యాస రుద్రాభిషేకంతో పా టు 54లీటర్ల పాలతో ఆ పరమశివుడికి క్షీరాభిషేకం చేశారు. భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. తెల్లవారుజాము నుంచి కాశీబుగ్గ పురవీధుల్లో పండుగ వాతవరణం నెలకొంది. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షుడు గుండేటి నరేంద్రకుమార్, స్టాండింగ్ కమిటీ సభ్యులు బయ్యా స్వామి, కార్పొరేటర్ స్వర్ణలత, కమిటీ సభ్యులు కొమురయ్య, బోడకుంట్ల వైకుంఠం, రమేశ్, భాస్కర్, కృష్ణమూర్తి, రాజు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి క్షీరాభిషేకం..

శ్రీరంగనాథస్వామి ఆలయంలో వేంకటేశ్వరస్వామి అలివేలు మంగ, పద్మవతి అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు 108 లీటర్ల ఆవుపాలు, పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో సాగిన ఈ కార్యక్రమంలో ఆరుట్ల వెంకటాచార్యులు, వంగరి రవి, మిట్టపెల్లి సదానందం, సాంబారి ప్రభాకర్, మంచాల శ్రీనివాసు, చిమ్మని రమేశ్, తోట బాలరాజు, రమేశ్, బండారి భాస్కర్, గడ్డం అశోక్, శ్రీరాముల పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గ ఆలయంలో..

మిల్స్‌కాలనీ: 9వడివిజన్ దయానందకాలనీలోని కనకదుర్గ ఆలయంలో నూతన సంవత్సరం సందర్భంగా భక్తులతో సందడి నెలకొంది. ఉదయం నుండే భక్తులు ఆలయానికి విచ్చేసి దేవీమాతకు పూజలు చేశారు. పూజల్లో ఆలయ కమిటీ అధ్యక్షుడు మీసాల ప్రకాష్, ప్రధాన అర్చకుడు శ్రవణకుమార్, ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.


కాశీబుగ్గ: వేంకటేశ్వస్వామికి అభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

వైభవంగా అయ్యప్ప మహాపడిపూజ

పోచమ్మమైదాన్, జనవరి01: వరంగల్ 29వ డివిజన్ కొత్తవాడలో స్థానిక మాజీ కార్పొరేటర్, టీఆర్ఎస్ నాయకులు యెలుగం శ్రీనివాస్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహాపడి పూజను సోమవారం వైభవంగా నిర్వహించారు. 21ఏళ్లుగా నూతన సంవత్సరం రోజున క్రమం తప్పకుండా పడిపూజను నిర్వహిస్తుండడం విశేషం. ఈ సందర్భంగా ఉదయం నుండే అయ్యప్పస్వామికి అభిషేకాలు, సహస్రనామార్చన, ప్రత్యేక పూజలో పడి దీపాలంకరణ, మహాన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో భజన నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్‌బాబు, యెలుగం సత్యనారాయణ, జారతి రమేశ్, బస్వరాజు కుమార్, దామెర సర్వేష్, గుడిబోయిన గోపాల్‌రావు, చిప్ప వెంకటేశ్వర్లు, అడిగొప్పుల సంపత్, దువ్వల రాజేందర్, ట్యాంకర్ రవి, కూరపాటి సంపత్, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.


అయ్యప్పస్వామి మహాపడిపూజలో పాల్గొన్న భక్తులు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కేక్ కట్‌చేసి యువత సంబురాలు.. ప్రజాప్రతినిధులకు పలువురి శుభాకాంక్షలు

పోచమ్మమైదాన్, జనవరి01: వరంగల్ పోచమ్మమైదాన్ సెంటర్‌లో కాంగ్రెస్ నేతలు పోటాపోటీగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పోశాల పద్మ గౌడ్ కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చారు. జూలూరి సుభాష్ గౌడ్, గోరంటల రాజు అధ్యక్షతన సాగిన ఈ వేడుకల్లో తక్కెళ్లపల్లి రాము, పలువురు నేతలు పాల్గొన్నారు. నగర మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పార్టీ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి, కట్ల శ్రీను, ప్రసాద్, అయూబ్ పాల్గొన్నారు.

ఇండియన్ పెంతకోస్త్ చర్చిలో..

28వడివిజన్ పోచమ్మమైదాన్‌లోని ఇండియన్ పెంతకోస్త్ చర్చి లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. కార్పొరేషన్ స్టాడింగ్ కమిటీ మెంబర్ యెలుగం లీలావతి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సత్యనారాయణ, మురళి, భాస్కర్, సురేష్, అరుణ్, ఏసోబు పాల్గొన్నారు.

అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో..

అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆనంద నిలయం బాలికల ఆశ్రమంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ డాక్టర్ అనితారెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హోం నిర్వాహకురాలు సుజాత, రక్ష పాల్గొన్నారు.


మిల్స్‌కాలనీ: కేక్‌ను కట్ చేస్తున్న స్థానిక నాయకులు

మిల్స్‌కాలనీలో..

11వడివిజన్ మిల్స్‌కాలనీలోని తెలంగాణ జంక్షన్‌లో స్థానిక నాయకుడు సందెల లాజర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో లాజర్‌తో పాటు కూరబోట సదానందం, జన్నురవి, ఈసంపెల్లి ప్రభాకర్, యాకూబ్, రవి, సురేష్, సుధాకర్‌పాల్గొన్నారు.

కోటలో..

ఖిలావరంగల్: శంభునిపేట లెనిన్‌నగర్‌లోని ఫైత్‌హోమ్ చర్చ్‌లో కార్పొరేటర్ బైరబోయిన దామోదర్‌యాదవ్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో లెనిన్‌నగర్ అధ్యక్షుడు సురేష్, కార్యదర్శి కమలాకర్, అశోక్‌కుమార్, సురేష్, నలిగంటి నవీన్, రాంబాబు, శ్రీనివాస్, నరేష్ పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు

ఖిలావరంగల్: నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని ప్రజాప్రతినిధులను కలుసుకుని పలువురు శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ నన్నపునేని నరెందర్‌ను కార్పొరేషన్ ఉద్యోగ సంఘు నేతలు, కార్పొరేటర్ పసునూరి స్వర్ణలత, కేడల పద్మ, జీడబ్ల్యూఎంసీ జేఏసీ అధ్యక్షుడు గౌరీశంకర్, సభ్యులు బిర్రు శ్రీను, బొట్ల రమేశ్, రాజారపు భాస్కర్, ధర్మరాజు, బొట్ల భిక్షపతి, వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కటకం పెంటయ్య, ప్రధాన కార్యదర్శి గోరంటల యాదగిరి, ఉపాధ్యక్షుడు దుగ్యాల గోపాల్‌రావు, బల్దియా ఆరోగ్య అధికారి రాజారెడ్డి, సానిటరీ సూపర్‌వైజర్ సుధాకర్, ఎస్సైలు భీమయ్య, సురేందర్, ఇంజిరీంగ్ సిబ్బంది, ఈఈలు భిక్షపతి, విద్యాసాగర్, డీఈలు రవికుమార్, సంజయ్, రవీందర్, ఏఈలు కార్తిక్‌రెడ్డి, సాంకేతిక నిపుణులు సురేష్, ఆర్‌టీసీ యూనియన్ నాయకులు బాబు, పీఆర్ రెడ్డి, 19వ డివిజన్ టీఆర్ఎస్ కార్యకర్తలు, మల్లికాంబ మనోవికాస కేంద్ర విద్యార్థులు క్యాంపు కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నగరవాసులకు మేయర్ నరేందర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

చాంబర్ ప్రతినిధులు..

కాశీబుగ్గ: వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షుడు కటకం పెంటయ్య పలువురు ప్ర జాప్రతినిధులతో పాటు సీపీ సుధీర్‌బాబులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఎంపీ పసునూటి దయాకర్, మేయర్ నరేందర్, వర్ధన్నపేట్ ఎమ్మెల్యే అరూరి రమేశ్, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మరెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమెల్యే డాక్టర్ రాజయ్య, హన్మకొండ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, సీపీ సుధీర్‌బాబు, ఏసీ పీ రాయల ప్రభాకర్, మార్కెట్ చైర్మెన్ కొంపెల్లి ధర్మరాజు, ఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్ అన్నపనేని గోపాల్‌రావును కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. కర్యాక్రమంలో చాంబర్ అధ్యక్ష, కార్యదర్శులు పెంటయ్య, యాదగిరి, ఉపాధ్యక్షుడు గోపాల్‌రావు, సంయుక్త కార్యదర్శి రవీందర్‌రెడ్డి, కోశాధికారి పూర్ణచందర్‌రావు, కార్యవర్గ సభ్యులు, వివిధ సెక్షన్ల అధ్యక్ష, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు..

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొంపెల్లి ధర్మరాజు, మార్కెట్ కార్యదర్శి నిర్మల పలువురు ఎమ్మెల్యేలను కలిసి పుష్పగుచ్ఛాలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. వర్ధన్నపేట్ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, జేసీ దయానంద్, సీపీ సుధీర్‌బాబును వారు కలిశారు. వారివెంట మార్కెట్ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, డైరెక్టర్లు బోయినపెల్లి యుగేందర్‌రావు, సంగరబోయిన చందర్, వీరన్న, కవితా రెడ్డి, మొగిలి తదితరులున్నారు.


వరంగల్: మంత్రి హరీశ్‌రావుతో మర్రి యాదవరెడ్డి

మంత్రి హరీశ్‌రావుకు..

వరంగల్: రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి హరీశ్‌రావును కుడా చైర్మెన్ మర్రి యాదవరెడ్డి కలిశారు సోమవారం హైదరాబాద్‌లో మంత్రి హరీశ్‌రావును కలిసిన ఆయన పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో టీఆర్ఎస్ నేతలు నాగుర్ల వెంటేశ్వర్లు, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.


ఖిలావరంగల్: మేయర్ నరేందర్‌ను కలిసిన ఉద్యోగ సంఘాల నాయకులు


కాశీబుగ్గ: ఎమ్మెల్యే అరూరి రమేశ్, చల్లా ధర్మారెడ్డితో మార్కెట్ చైర్మన్ ధర్మరాజు, కార్యదర్శి నిర్మల

కోటలో పర్యాటకుల సందడి

ఖిలావరంగల్, జనవరి01: చారిత్రాత్మక ఓ రుగల్లు కోటలో సోమవారం పర్యాటకుల సంద డి నెలకొంది. ఆంగ్ల సంవత్సరాదిని పు రస్క రించుకొని ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో ఖిలా వరంగల్ శిల్పాల ప్రాంతం, చిల్డ్రన్‌పా ర్క్, గుండు చెరువు, శంభునిగుడి, అగర్తల ప్రాంతాలను సందర్శించేందుకు వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు తరలివచ్చారు.


కోటను సందర్శించిన పర్యాటకులు

భీమాకోరెగావ్‌కు తరలిన నాయకులు

కాశీబుగ్గ, జనవరి01: మహారాష్ట్రలోని భీమా కోరేగావ్‌లో నిర్వహించిన విజయదివస్ వేడుకలకు నగరంలోని దేశాయిపేట్ ప్రాంతానికి చెందిన దళితరత్న కంకణాల కవిరాజారావు ఆధ్వర్యంలో పలువురు తరలివెళ్లారు. పీష్వాలపై మహర్ రెజిమెంట్ విజయం సాధించిన 200 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేడుకలను నిర్వహించినట్లు వారు తెలిపారు. చరిత్రాత్మక యాత్రలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.

‘నూతన’ సంబురం

- గ్రేటర్ వరంగల్‌లో నూతన సంవత్సర వేడుకలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్న నగరవాసులు
- పలు చోట్ల పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

నగరంలో నూతన సంవత్సన వేడుకలను ప్రజలు సోమవారం వైభవంగా జరుపుకున్నారు. యువత స్వీట్లు, కేకలు పంపిణీ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. పలు చోట్ల ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొని క్యాలెండర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యూ ఇయర్ విషెస్ తెలిపారు. ఆలయాల్లో పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. క్రిస్టియన్లు ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



భీమారం : లార్డు వృద్ధాశ్రమంలో వృద్ధులకు కేక్ తినిపిస్తున్న అనితారెడ్డి

రెడ్‌క్రాస్‌లో..

అర్బన్ కలెక్టరేట్, జనవరి 01 : హన్మకొండ సుబేదారి లోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలో ఆదివారం ఉదయం సొసైటీ పాలక వర్గం, సిబ్బంది ఆధ్వర్యంలో నూతన సంవత్సన సంబురాలు చేసుకున్నారు. సొసైటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ కె.సుధాకర్‌రెడ్డి కేక్‌కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ వేడుకల్లో సొసైటీ కార్యదర్శి ఎం నాగయ్య, మేనేజింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి, పొట్లపల్లి శ్రీనివాసరావు, ఈవీ శ్రీనివాసరావు, బొమ్మనేని పాపిరెడ్డి, డాక్టర్ టీ విజయలక్ష్మి, పెద్ది వెంకటనారాయణ గౌడ్, చెన్నమనేని విజయశ్రీ,బీ హరిప్రసాద్, సంస్థ మేనేజర్ రవీందర్‌రావు, టెక్నీషియన్లు మురాద్, రవి, హరి, శివకుమార్, సురేశ్, శ్రీనివాస్, శిరీష, సునీత, కరుణశ్రీ, పావని, కల్పనపాల్గొన్నారు. అనంతరం పాలకవర్గ సభ్యులు జేసీ దయానంద్‌ను కలసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో..

హన్మకొండ,నమస్తేతెలంగాణ: కాకతీయ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌యూఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కమలేష్ కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు లకుపతి, వెంకటేశ్, నెల్సన్, రాజశేఖర్, విశ్వతేజ, ప్రశాంత్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

నూతన సంవత్సరాన్ని పురష్కరించుకుని ఎన్జీవోస్‌కాలనీ పరిధిలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీఎన్జీవోస్ కాలనీలోని వేంకటేశ్వరాలయం, నాగరాజరాజేశ్వరాలయం, భవానీనగరన్‌లోని భవాని మాత ఆలయం, రాంనగర్‌లోని హనుమాన్ దేవాలయంలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేంకటేశ్వరాలయంలో ప్రధాన అర్చకులు డింగిరి వాసు దేవాచార్యులు, భవాని మాత దేవాలయంలో అర్చకులు పాలకుర్తి బుచ్చరామయ్య శర్మ, హనుమాన్ దేవాలయంలో సత్యప్రకాశ్‌మిశ్రా, గోపాలపురం సాయకృష్ణకాలనీలోని మహలక్ష్మి దేవాలయంలో రామకృష్ణచార్యులు, మురళీధరచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎంపీకి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్

న్యూశాయంపేట : నూతన సంవత్సరం సందర్భంగా ఎంపీ పసునూరి దయాకర్‌ను సోమవారం ఆయన నివాసంలో 43 డివిజన్ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, మాజీ కార్పొరేటర్ మేకల బాబురాలు మర్యాద పూర్వకంగా కల్సి పూలగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ ఇంటి పార్టీ ఆధ్వర్యంలో..

తెలంగాణ ఇంటి పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వొల్లాజి రవీందర్ అధ్యక్షతన హన్మకొండ అంబేద్కర్ సెంటర్‌లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాజమొగిళి, రంజిత్, ముమార్, కృష్ణారావు, సురేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కార్పొరేటర్

భీమారం : నూతన సంవత్సరాల వేడుకలను పురస్కరించుకుని గోపాలపురంలో సోమవారం ఆదర్శ తాపీ మేస్త్రీల, కార్మికుల సంఘం ముద్రించిన క్యాలెండర్‌ను కార్పొరేటర్ సునీల్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు డీ సుధాకర్, ప్రధాన కార్యదర్శి ఎం స్వామి, కమిటీ నాయకులు ఇమ్మడి భిక్షపతి, మల్యాద్రి, డీ కృష్ణ, కోటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

లార్డు వృద్ధాశ్రమంలో అన్నదానం

భీమారం పలివేల్పుల రోడ్డులోని లార్డు వృద్ధాశ్రమంలో సోమవారం కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని లార్డు వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేశారు. హసన్‌పర్తి మండల కేంద్రంలో 2005-06 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నాగమళ్ల ఝాన్సీలక్ష్మి, ఓడెల రమేశ్, మేకల దినేశ్, గిన్నారపు ప్రశాంత్, జన్ను రమేశ్, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ అనితారెడ్డి వృద్ధులతో కలిసి కేక్ కట్ చేశారు. వాగ్దేవి కాలేజీ అధ్యాపకులు మదారపు వేణుగోపాల్ వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఆశ్రమ నిర్వాహకులు నరేశ్, కరుకాల రక్షారెడ్డి, అజయ్, దుర్గ, సందీప్తి పాల్గొన్నారు.



మడికొండ : కేక్ కట్ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ అజయ్



న్యూ శాయంపేట : ఎంపీకి పుష్పగుచ్ఛం ఇస్తున్న కార్పొరేటర్ విద్యాసాగర్

చర్చిల్లో వేడుకలు

సిద్ధార్థనగర్ : ఫాతిమానగర్‌లోని వరంగల్ పీఠాధిపతి బిషప్ ఉడుముల బాల ఆధ్వర్యంలో ఫాతిమాకెథడ్రల్‌లో, రివైవల్ క్రిస్టియన్ సెంటర్ పాస్టర్ కే కురియన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చిలకు సంబంధించిన సంఘపెద్దలు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట సివిల్, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో..

మడికొండ : కాజీపేట చౌరస్తాలో కాజీపేట సివిల్, ట్రాఫిక్ పోలీసులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ అజయ్ కేక్ కట్ చేయగా ఎస్సైలు, సిబ్బంది సంబురాలు జరుపుకున్నారు. అలాగే అంబేద్కర్‌నగర్‌లోని అల్పాడి మెగా చర్చిలో బిషప్ జాన్ మార్కండేయ-రోజ్‌మేరీ అధ్యక్షతన నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ అజయ్ హాజరై కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మార్యాల కృష్ణ, పాస్టర్ పోతుల సాంబయ్య, నాగేశ్వర్‌రావు, బాబురావు, చర్చి సంఘ సభ్యులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రమేశ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

2018లో మరింత అభివృద్ధి

ఎమ్మెల్యే అరూరి రమేశ్

భీమారం, జనవరి 01: కొత్త సంవత్సరం 2018లో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని శరవేగంగా అభివృద్ధి చేయడానికి కృషిచేస్తాని ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని నగరంలోని ఎమ్మెల్యే రమేశ్ స్వగృహంలో సోమవారం 57వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు డివిజన్‌లో ఇంటింటికీ అందిచేందుకు ముద్రించిన 2018 సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే రమేశ్ ఆవిష్కరించారు. ఎమ్మెల్యేకు కార్పొరేటర్లు, టీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు, నాయకులు బొకేలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ అనంతరం స్వీట్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తాన్నారు. విలీన గ్రామాల అభివృద్ధికి ఒక గ్రామానికి రూ.కోటి పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వెంకటేశ్వర్లు, టీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, బండ యాదగిరి, గడ్డం శిరాంప్రసాద్, చిర్ర వీరస్వామి, పులెండ్ల శ్రీధర్, సతీశ్‌యాదవ్, మట్టెడ పౌల్, అనిల్‌కుమార్, నాగరాజుయాదవ్, ఖాదర్‌బాబా, చకిలం చంద్రశేఖర్, పావురాల సమ్మయ్య, నంది శ్రీనివాస్, కనకచారి, తిరుపతి, సురేశ్ పాల్గొన్నారు.



సిద్ధార్థనగర్ : వేడుకల్లో పాల్గొన్న సీపీ సుధీర్‌బాబు

కొత్తగా ఆలోచించాలి : సీపీ

సిద్ధార్థనగర్, జనవరి 01: పాత సంవత్సరం చేదు జ్ఞాపకాలను వదిలి పెట్టి నూతన సంవత్సరం సందర్భంగా కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని సీపీ సుధీర్‌బాబు అన్నారు. ఫాతిమానగర్ జంక్షన్‌లోని ఫాతిమా కాంప్లెక్స్‌లో సోమవారం తెల్లవారి జామున రెండు గంటల సమయంలో సీపీ కేక్‌కట్ చేసి సంబురాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ వెంకట్‌రెడ్డి, ఏసీపీ సత్యానారయణ, కాజీపేట సీఐ అజయ్‌కుమార్, మడికొండ సీఐ సంతోష్‌కుమార్, హసన్‌పర్తి సీఐ కిషన్, కాజిపేట ట్రాఫిక్ సీఐ నర్సయ్య, ట్రాఫిక్ ఎస్సై ఖన్నం మధు, రఘుచందర్, వరంగల్ పీఠాధిపతి బిషప్ ఉడుముల బాల, విచారణ గురువు బాలశౌరి, పూజారి శ్రీనివాసశర్మ, దర్గా కాజిపేటకు చెందిన పీస్‌కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జెడ్పీ చైర్‌పర్సన్ పద్మకు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఉద్యోగులు

జెడ్పీచైర్‌పర్సన్ పద్మ నివాసంలో..

సుబేదారి, జనవరి 01 : నూతన సంవత్సరం సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ పద్మను జిల్లాపరిషత్ ఉద్యోగులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హన్మకొండ సర్క్యూట్ గెస్ట్‌హౌస్ రోడ్డులోని చైర్‌పర్సన్ నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పద్మ దంపతులు కేక్ చేశారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ 2018 సంవత్సరంలో ప్రతి ఒక్కరి కుటుంబాల్లో నూతన వెలుగులు రావాలని ఆకాంక్షించారు. అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో విజయగోపాల్, డిప్యూటీ సీఈవో అనిల్‌కుమార్‌రెడ్డి, సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.





సిద్ధార్థనగర్ : చర్చిలో పాటలు పాడుతున్న యువతులు, ప్రార్థనలో బిషప్



భీమారం : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ సునీల్‌కుమార్

హమారా వరంగల్
ntnews.com ntwarangal.com

సరిత గెలుపుతో డివిజన్ మరింత అభివృద్ధి

- మేయర్ నన్నపునేని నరేందర్
- మురళి ఆశయాలు నెరవేర్చడానికి మద్దతుగా నిలవండి : అభ్యర్థి సరిత

నయీంనగర్, జనవరి 01 : 44 డివిజన్ ప్రజలు సరితను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటే డివిజన్ వేగంగా అభివృద్ధి చెందుతుందని మేయర్ నన్నపునేని నరేందర్ అన్నారు. ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా పోచమ్మకుంట, సగరకాలనీలో మేయర్ నరేందర్ సోమవారం సాయంత్రం అభ్యర్థితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాదరణ కలిగిన కార్పొరేటర్ మురళిని దుండగులు అతికిరాతకంగా హత్య చేశార ని, దాని కారణంగానే ఇవాళ 44వ డివిజన్‌కు ఉప ఎన్నిక రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. అదే స్థానానికి సరిత పోటీ చేస్తున్న తరుణం లో సహృదయంతో తప్పుకోవాలని పార్టీలకు విన్నవించినప్పటికీ తిరస్కరించి బరిలో ఉండటంతో పోటీ అనివార్యం అయిందన్నారు. ప్రజలంతా సరితకు బాసటగా నిలిచి విజ యం అందిస్తే డివిజన్‌ను మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు.



యువకుడిని ఓటు అడుగుతున్న మేయర్ నరేందర్, అభ్యర్థి సరిత

అభ్యర్థి అనిశెట్టి సరిత మాట్లాడుతూ భర్త పోయిన బాధలో ఉన్నప్పటికీ ఆయన ఆశయాలను కొనసాగించడానికి రోడ్డెక్కాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. మీ ఇంటి ఆడబిడ్డగా ఆదరించి గెలిపిస్తే ఎమ్మెల్యే, మేయర్, ఎంపీ, నగర కార్పొరేటర్ల సహకారంతో డివిజన్ అభివృద్ధి చేసి, మురళి చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, టీఆర్‌ఎస్ డివిజన్ ఎన్నికల ఇన్‌చార్జి నలుబొల సతీష్, టీఆర్‌ఎస్ మైనార్టీసెల్ అధ్యక్షుడు నయీముద్దీన్, నాయకులు చెరుకు శ్రీను, శాతిరి భిక్షపతి, కుమారస్వామి, చాగంటి రమేశ్, అయిలయ్య, ఉమారెడ్డి, అనిశెట్టి మురళి సొదరీమణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సురేశ్ గౌడ్



హన్మకొండ, నమస్తేతెలంగాణ : బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నాగపురి సురేశ్‌గౌడ్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ప్రకటించారు. హన్మకొండ నగరానికి చెందిన సురేశ్ గౌడ్ బీసీ సంఘం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలను అందజేస్తున్నట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

'ఉద్యోగ నియామకాల్లో వసూళ్ల దందాను నిలువరించండి'

న్యూశాయంపేట, జనవరి 01 : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వరంగల్ అర్బన్ పరిధిలోని రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే), జిల్లా ఎర్లీ ఇంటవెన్షన్ సెంటర్‌లో వివిధ పోస్టుల నియామకాల కోసం నిరుద్యోగుల నుంచి వసూళ్ల దందా చేస్తున్నారని దానిని వెంటనే నిలువరించాలని తెలంగాణ నిరుద్యోగులు పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లెల రాజయ్య అన్నారు. హన్మకొండలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద నిరుద్యోగ అభ్యర్థులు ఎన్నో ఆశలు పెట్టుకుని ఉన్నారన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగాలను వేంటనే భర్తి చేయాలని కోరారు. సంబదిత ఉన్నతాధికారులు, జిల్లా మెజిస్ట్రేట్ ప్రత్యేక చొరవ తీసుకుని పారదర్శంకంగా ఉద్యోగాల భర్తిచేయాలని కోరారు.

7న రజక పోరుగర్జన

న్యూశాయంపేట, జనవరి 01 : జనవరి 7న హైదరాబాద్‌లోని నిజాం కాళాశాల గ్రౌండ్‌లో జరిగే రజక పోరుగర్జన బహిరంగ సభకు వరంగల్ ఉమ్మడి జిల్లాల నుంచి రజకులు పెద్ద ఎత్తున తరలిరావాలని రజక రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చాపర్తి కుమారస్వామి పిలుపునిచ్చారు. వరంగల్ పోచమ్మగుడి ఆవరణలో రజక రిజర్వేషన్ పోరాట సమితి 29వ డివిజన్ అధ్యక్షుడు కాల్వల చంద్రమౌళి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాల్వల లక్ష్మీనారాయణ, పసునూరి ప్రభాకర్, కాల్వల ప్రభాకర్, మొగిళి, గణేశ్, నరేశ్, కోటి, జగదీశ్వర్, వేణు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు గిఫ్ట్ బాక్స్‌లు పంపిణీ

న్యూశాయంపేట, జనవరి 01: గుడ్ న్యూస్ ఆఫ్ ద రెసురెక్షన్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సోమవారం హన్మకొండ 30వ డివిజన్ లోటస్ కాలనీలోని హౌజ్ ఆఫ్ హోప్ నిలయంలోని అనాథ పిల్లలకు గిఫ్ట్ బాక్స్‌లు పంపిణీ చేసినట్లు సేవా సంస్థ సభ్యులు కొంగర కవిత, చిట్టిరెడ్డి పద్మ, జాన్‌ప్రసాద్ తెలిపారు. అనంతరం వారు మట్లాడుతూ డివిజన్ కార్పొరేటర్ బోడ డిన్నా, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ కొంగర శామ్యూల్‌చే బాక్సులు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమార్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

సేవాదృక్పథాన్ని అలవర్చుకోవాలి

మడికొండ, జనవరి 01: ప్రతి ఒక్కరూ సేవాదృక్పథాన్ని అలవర్చుకోవాలని కాజీపేట రైల్వే డీజిల్ లోకో షెడ్ డీఈ రవికుమార్, కాజీపేట ఇన్‌స్పెక్టర్ అజయ్ సూచించారు. కాజీపేట జంక్షన్ పరిధిలోని రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో రైల్వే కాంట్రాక్టర్ పీ సురేశ్‌బాబు పేదలకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇమ్మడి రవి, పిల్లి క్రిష్టఫర్, సోని, దానం, సుంచు కృష్ణ, రావుల సదానందం, మర్యాల కృష్ణ, సరిల్‌లారెన్స్, కోల వినోద, సరోజన, అఫ్జల్, దశరథం, శంకర్, అశోక్, ప్రదీప్, సురేశ్, ప్రవీణ్, కృష్ణ, నరేశ్, రోహిత్, శ్రవణ్, రాజేశ్, రాజు, రవి, అరవింద్ పాల్గొన్నారు.



దుప్పట్లు అందజేస్తున్న ఇన్‌స్పెక్టర్ అజయ్



ఫ్లెక్సీపై సంతకం చేస్తున్న పర్చ కోదండరామారావు

అవినీతి అంతానికి నాంది పలకాలి..

కేయూ ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్ జ్యోతి

రెడ్డికాలనీ, జనవరి 01: ప్రతి ఒక్కరూ ఒక కొత్త ఆశయంతో అవినీతి అంతానికి నాంది పలకాలని కేయూ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ జ్యోతి అన్నారు. సోమవారం హన్మకొండ వేయిస్తంభాల గుడి ఎదుట జ్వాల అవినీతి వ్యతిరేక సంస్థ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి మాట్లాడుతూ దేశంలో రోజురోజుకూ పెరిగిపోతున్న అవినీతిని అంతమొందించేందుకు ప్రతిఒక్కరూ తమవంతుగా కృషి చేయాలన్నారు. దేశాన్ని అవినీతి రహితంగా తీర్చిదిద్దే బాధ్యత యువతపైనే ఉందన్నారు. అనంతరం లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర ముఖ్య సలహాదారులు పర్చ కోదండరామారావు మాట్లాడుతూ అవినీతిని పెంచి పోషిస్తున్న నాయకులను, అధికారులను తరిమికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జ్వాల అవినీతి వ్యతిరేక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకరి ప్రశాంత్, ఎన్‌సీసీ కోఆర్డినేటర్ ఎం.సదానందం, జ్వాల సంస్థ సభ్యులు కృష్ణమూర్తి, అన్వేష్, సాంబయ్య, రాజ్‌కుమార్, ఓంకార్, రుక్, కృష్ణ, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న కేఎంసీ ప్రిన్సిపాల్, విద్యార్థులు

'అతిథి'కి కేఎంసీ విద్యార్థుల ఆర్థిక చేయూత

దత్తత తీసుకుంటున్నట్లు ప్రిన్సిపాల్ ప్రకటన

నయీంనగర్,జనవరి 01: కేయూ రోడ్డులోని అతిథి మనోవికాస కేంద్రానికి కేఎంసీ తృతీయ సంవత్సరం విద్యార్థులు ఆర్థిక చేయూతనందించారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని సోమవారం విద్యార్థుల మధ్య కేక్ కట్ చేశారు. ఆశ్రమంలో ఓ షెడ్ నిర్మించడానికి రూ.11 వేల నగదు, 10 బస్తాల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా అతిథిని దత్తత తీసుకుంటున్నట్లు కేఎంసీ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పీఈటీ ప్రభాకర్, మెడిసిన్ విద్యార్థులు పాల్గొన్నారు.

'రైతు, రైతు కూలీల చట్టాన్ని ప్రవేశపెట్టాలి'

మడికొండ, జనవరి 01: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు, రైతు కూలీల చట్టాన్ని ప్రవేశపెట్టాలని న్యాయవాది నండూరి శరత్‌బాబు కోరారు. కాజీపేట మీడియా పాయింట్‌లో సోమవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శరత్‌బాబు మాట్లాడుతూ 2004లో రైతు, రైతుల ఆత్మహత్యలపై సుప్రీంకోర్టు, హైకోర్టులో పిల్ వేసినట్లు తెలిపారు. దానిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాగా పంపినట్లు చెప్పారు. ఇందుకు సంబంధించి నేటి వరకు ఎలాంటి ప్రతిని ప్రభుత్వం విడుదల చేయలేదన్నారు. ఆర్థిక, రాజకీయ, సాంఘిక, సామాజిక అసమానతలు తొలగించి ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా సహకారం అందించడమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశమన్నారు. సమావేశంలో తోట నర్సింహారావు, ఫిలిప్ లాజరస్ పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నండూరి శరత్‌బాబు

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

మడికొండ, జనవరి 01: కాజీపేట చౌరస్తాలో టీఆర్‌ఎస్ అర్బన్ ప్రధాన కార్యదర్శి, రైతు కోఆర్డినేటర్ సుంచు కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీ మేరకు 24 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తున్నారని చెప్పారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎంకు రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎండీ సోని, కోల వినోద, మర్యాల కృష్ణ, పాలడుగుల శివకుమార్, భిక్షపతి, సుంచు రఘురాం, ఎస్‌కే మహమూద్, అయ్యాల దానం, మైలారం శంకర్, మేకల కేదారియాదవ్, సుబ్బు, సరోజిని, సురేందర్, బోయిని భిక్షపతి, రవి, క్యాప్‌రాజు పాల్గొన్నారు.



క్షీరాభిషేకం చేస్తున్న సుంచు కృష్ణ

యూ-డైస్ తనిఖీలు పూర్తి

- 286 పాఠశాలలను సందర్శించిన 21 బృందాలు
- నేడు జిల్లాస్థాయి సమీక్షా సమావేశం

హన్మకొండ, నమస్తే తెలంగాణ: విద్యావ్యవస్థలో లోపాలు, అక్రమాలను అరికట్టేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంస్కరణలు అమలు చేస్తున్నది. లోపభూయిష్టమైన విధానాలను నిరోధించి పాఠశాల విద్యా వ్యవస్థలో సమూల మార్పులు, పారదర్శకమైన విధి విధానాలు అమలు చేయాలని చూస్తున్నది. వరంగల్ అర్బన్ జిల్లా పరిధిలోని 11 మండలాల్లో ప్రభుత్వ, ప్రైవేటు, గురుకుల విద్యాలయాల్లో సౌకర్యాలు, అసౌకర్యాలపై జిల్లాస్థాయిలో యూ-డైస్ పర్యవేక్షణాధికారులు తనిఖీలు పూర్తి చేశారు. జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు అందజేసిన నివేదికల ఆధారంగా జిల్లాస్థాయి బృందాలు నివేదికలను సమగ్రంగా పరిశీలించారు. గతంలో రాష్ట్రస్థాయి బృందాలు నామమాత్రంగా తనిఖీ చేపట్టగా, ఆ నివేదికల ఆధారంగా ప్రభుత్వం అందిస్తున్న కార్యక్రమాలను పక్కదారి పట్టించి, వ్యవస్థను ప్రక్షాళన చేసేవారు. కానీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు విద్యార్థులకు నేరుగా చేరేలా, అక్రమాలకు చెక్ పెట్టడంలో భాగంగా తనిఖీలు పూర్తి చేశారు.

23 నుంచి 30 వరకు తనిఖీలు

వరంగల్ అర్బన్ జిల్లాలో అన్ని యాజమాన్యాల కింద 1140 పాఠశాలలున్నాయి. డిసెంబర్ 23 నుంచి 30 వరకు 286 పాఠశాలల్లో 21 జిల్లా స్థాయి బృందాలు తనిఖీ చేశాయి. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, ప్రత్యేకాధికారులు గతంలో అందజేసిన నివేదికలను ఆ బృందాలు పరిశీలించాయి. 4 పేజీల సమాచారంతో సరి పోల్చుతూ వారు ఇచ్చిన నివేదిక సరిగా ఉందో, కల్పితమో క్షుణ్ణంగా పరిశీలించాయి.

పరిశీలించిన అంశాలు ఇవే..

ప్రభుత్వ, ప్రైవేటు, అన్ని గురుకుల విద్యాలయాలలో మౌలిక వసతులు ఉన్నాయా..?, లేవా..? పరిశీలించాయి. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల సంఖ్య, తరగతి గదుల వివరాలు, తాగునీరు, మరుగుదొడ్లు, హ్యాండ్‌వాష్ తదితర వసతులను సమగ్రంగా పరిశీలించి, నివేదికలు రూపొందించాయి. పాఠశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలకు మించి మరేవైన వివరాలను నివేదికలో పొందుపరిచారో పలు కోణాల్లో తనిఖీ చేసి, తుది నివేదిక రూపొందించాయి.



భట్టుపల్లి పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న తనిఖీ బృందం

నేడు జిల్లా స్థాయి సమీక్షా సమావేశం

జిల్లాలో 21 తనిఖీ బృందాలు 286 పాఠశాలలో చేపట్టిన తనిఖీలపై నేడు(జనవరి 2న) జిల్లాస్థాయి సమీక్షా సమావేశాన్ని డీఈవో ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఆ బృందాలు ఇచ్చిన నివేదికల ఆధారంగా జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలో ఉన్న సౌకర్యాలపై రాష్ట్రస్థాయి అధికారులకు నివేదికలను అందించనున్నారు. వారి నివేదికల ఆధారంగా డేటా ఎంట్రీల నమోదు ప్రక్రియను చేపట్టనున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.







మహా పడిపూజలో పాల్గొన్న భక్తులు

బొమ్మలగుడిలో మహాపడిపూజ

కరీమాబాద్, జనవరి 01: అయ్యప్ప శరణుఘోషతో బొమ్మలగుడి మార్మోగింది. శ్రీ కాశీ విశ్వేశ్వర అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో సోమవారం మహా పడిపూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. వెలిదె ప్రదీప్‌శర్మ గురుస్వామి శాస్త్రోక్తంగా పూజ జరిపించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వందలాది మంది స్వాములు చేసిన భజనలు, కీర్తనలతో కరీమాబాద్ మార్మోగింది. పిల్లాపాపలతో బొమ్మలగుడిలో పండుగ వాతావరణం కనిపించింది. 20 ఏళ్లుగా ఏటా జనవరి 1వ తేదీన మహాపడిపూజను ఇక్కడ నిర్వహిస్తున్నారు. కలశాలతో అష్టోత్తర కలశాభిషేకం నిర్వహించారు. పూజ అనంతరం మహాన్నదానం నిర్వహించారు. పూజలో టీఆర్ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుండు సుధారాణి, 21వ డివిజన్ కార్పొరేటర్ మేడిది రజిత టీఆర్ఎస్ నాయకులు వొగిలిశెట్టి అనిల్‌కుమార్ బొమ్మలగుడి ధర్మకర్తలు వెలిదె శివమూర్తి, నాగమణి గురుస్వాములు, తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో సిద్ధేశ్వరుడు

స్వీట్ సిద్ధేశ్వరుడు

న్యూశాయంపేట, జనవరి 01: ఆంగ్ల నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని హన్మకొండలోని పద్మాక్షికాలనీ స్వయంభూ సిద్ధేశ్వర దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, 6గంటల నుంచి సామూహిక రుద్రాభిషేకాలు జరిపించారు. మధ్యాహ్నం 11కేజీల చిత్రాన్నం(పులిహోర)తో అన్నపూజ నిర్వహించారు. 50 కేజీల లడ్డూ, బుంది, 11రకాల స్వీట్స్‌తో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ ప్రధానార్చకులు సిద్ధేశుని రవికుమార్, మధుకుమార్, సురేశ్‌కుమార్‌లు తెలిపారు.

Mean deviation of 6,7,10,12,13,4,12,16 ?

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

SENIOR INTER

MEASURES OF DISPERSION

Range, mean deviation, variance and standard deviation are some measures of dispersion for ungrouped and grouped data.

Mean of ungrouped data $(\bar{x}) = \frac{\textit{sum of the observations}}{\textit{number of observations}}$

Mean of grouped (Discrete) data

$(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ where $N = \Sigma f_i$

Mean of grouped (Continuous) data

$(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ **where**

$N = \Sigma f_i x_i$ = Midpoints class intervals

Median of the ungrouped data(M)

$=(\frac{n+1}{2})$th item, for n is odd

Average of $\frac{n}{2}, \frac{n+1}{2}$th items for n is even

Median for grouped data (M)

$= l + (\frac{n}{2} - m)\frac{c}{f}$ Median class = class of $\frac{n}{2}$th item, l = lower limit of the median class, C = width of the class interval, f = frequency of the median class, m = cumulative frequency of the class just preceding the median class.

Mean from the deviation method (Short cut method) $\bar{x} = A + C(\frac{\Sigma f_i d_i}{N})$ where A = Assumed mean, C = width of the class,

$d_i = \frac{x_i - A}{C}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about median $= \frac{\Sigma|x_i - M|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma fi|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of grouped data(discrete data) about median

$= \frac{\Sigma fi|x_i - M|}{n}$ where M= the xi whose c.f. is equal or just greater than $\frac{N}{2}$ = $N = \Sigma f_i$

Mean Deviation (M.D) grouped data (continuous data) about mean $= \frac{\Sigma fi|x_i - \bar{x}|}{N}$

where $\bar{x}$ is calculated mean using step deviation.

Mean Deviation (M.D) of grouped data (discrete data) about median

$= \frac{\Sigma fi|x_i - M|}{n}$ where $M = l + \frac{c}{f}(\frac{N}{2} - m)$

variation of grouped (discrete)data

$= \sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$

Standard deviation $\sigma = \sqrt{\frac{\Sigma(x_i - \bar{x})^2}{n}}$

coefficient of variance = C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

or C.V = $\frac{\textbf{Standard Deviation}}{\textbf{Mean}}$

SHORT ANSWER QUESTIONS

1.Find the mean deviation for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

Sol: Given the observations 6, 7, 10, 12, 13, 4, 12, 16 are 8 in number i.e., n = 8

Mean $(\bar{x}) = \frac{6+7+10+12+13+4+12+16}{8} = \frac{80}{8}$ = 10, the deviations from the mean $(x_i - \bar{x})$ are 6-10 = -4, 7-10, = -3, 10-10 =0, 12-10 =2, 13-10 =3, 4 -12 = -8, 12-10 =2, 16-10 =6.

The absolute values of the deviations are 4, 3, 0, 2, 3, 6, 2, 6 The mean deviation about the mean(M.D.) $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

$= \frac{4+3+0+2+3+6+2+6}{8} = \frac{26}{8} = 3.25$

2. Find the mean deviation about median for the data 13, 17, 16, 11, 13, 10, 16, 11, 18, 12, 17.

Ans: The ascending order of the observations is 10, 11, 11, 12, 13, 16, 16, 17, 17, 18, the number of observations 11 (odd). Median of the given data is

$M = (\frac{11+1}{2})^{th}$observation i.e., 6th term = 13.

The deviations of observations from the median are 13 - 13 =0, 17 -13 = 4, 16-13 =3, 11-13 = -2, 13-13 =0, 10-13 = -3, 16-13 = 3, 11-13 = -2, 18 -13 = 5, 12- 13 = -1, 17-13 =4, the absolute values of the deviations are 0, 4, 3, 2, 0, 3, 3, 2, 5, 1, 4.

The men deviation from the median is

$M.D = \frac{\Sigma|x_i - M|}{n}$

$= \frac{0+4+3+2+0+3+3+2+5+1+4}{11} = \frac{27}{11} = 2.45$

3. Find the variance and standard deviation for the data 5, 12, 3, 18, 6, 8, 2, 10.

Sol: Mean of the given data $\bar{x} = \frac{\Sigma x_i}{N} = \frac{5+12+3+18+6+8+2+10}{8} = \frac{64}{8} = 8$

the deviation of observations from the mean are 5-8 =-3, 12-8 = 4, 3-8 = -5, 18- 8 = 10, 6-8 = -2, 2-8 = -4, 10-8 =2 the absolute values of the deviations are 3, 4, 5, 10, 2, 0, 6, 2

variance $\sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n} = \frac{3^2+4^2+5^2+10^2+2^2+0^2+6^2+2^2}{8} = \frac{9+16+25+100+4+0+36+4}{8} = \frac{194}{8} = 24.25$

standard deviation $\sigma = \sqrt{24.25} = 4.95$

4. The coefficients of variation of two distributions are 60 and 70 and their standard deviations are 21 and 16 respectively. Find their arithmetic mean.

Sol: Given coefficient of variance of first distribution is C.V = 60

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

=> $\bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{21}{60} \times 100 = 35$

coefficient of variance of second distribution is C.V = 70

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

=> $\bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{16}{70} \times 100 = 22.85$

LONG ANSWER QUESTIONS

5. Find the mean deviation about the mean for the given data using step deviation method.

Marks obtained	0-10	10-20	20 - 30	30 - 40	40-50
Num— stu-	5	8	15	16	6

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - A}{10}$	fidi	$\lvert x_i - \bar{x}\rvert$	fi $\lvert x_i - \bar{x}\rvert$
0-10	5	5	-2	-10	22	110
10-20	8	15	-1	-8	12	96
20-30	15	25 A	0	0	2	30
30-40	16	35	1	16	8	128
40-50	6	45	2	12	18	108
	50			10		472

N = 50, mean $\bar{x} = A + C\left[\frac{\Sigma f_i d_i}{N}\right] = 25 + 10\left[\frac{10}{50}\right]$ = 25 +2 = 27, mean deviation about the mean

$M.D. = \frac{1}{N}\sum_{i=1}^{5} fi\,|x_i - \bar{x}|$

$= \frac{1}{50}(472) = 9.44$

INTER SPECIAL MATHS - II A

6. Calculate the variance and standard deviation of the following continuous frequency distribution.

Marks	30 - 40	40 - 50	50 - 60	60 - 70	70 - 80	80 - 90	90 - 100
Num- of stu-	3	7	12	15	8	3	2

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - 65}{10}$	d_i^2	fidi	fid_i^2
30-40	3	35	-3	9	-9	27
40-50	7	45	-2	4	-14	28
50-60	12	55	-1	1	-12	12
60-70	15	65	0	0	0	0
70-80	8	75	1	1	8	8
80-90	3	85	2	4	6	12
90-100	2	95	3	9	6	18
	50				-15	105

$N = 50, \Sigma f_i d_i = -15, \Sigma f_i d_i^2 = 105$

variance $= \sigma^2 = c^2\left[\frac{\Sigma fidi^2}{N} - \left(\frac{\Sigma fidi}{N}\right)^2\right]$ =

$= 10^2\left[\frac{105}{50} - \left(\frac{-15}{50}\right)^2\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105(50)}{50(50)} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{5250-225}{2500}\right] = \frac{5025}{50} = 201$

standard deviation $\sigma = \sqrt{201} = 14.18$

7. Find the variance and standard deviation of the following distribution

xi	4	8	11	17	20	24	32
fi	3	5	9	5	4	3	1

Sol: N= Σf_i = 3+5+9+5+4+3+1 =30 and $\Sigma f_i x_i$ = 4(3)+8(5)+11(9)+17(5)+20(4)+24(3)+32(1) = 420, $\bar{x} = \frac{\Sigma f_i x_i}{N} = \frac{420}{30} = 14$

B. LAXMINARAYANA
M.Sc., B.Ed.,
Senior Maths Faculty
9849386253



xi	fi	fixi	$x_i - \bar{x}$	$(x_i - \bar{x})^2$	$fi\,(x_i - \bar{x})^2$
4	3	12	-10	100	300
8	5	40	-6	36	180
11	9	99	-3	9	81
17	5	85	3	9	45
20	4	80	6	36	144
24	3	72	10	100	300
32	1	32	15	225	324

Variance $\sigma^2 = \frac{\Sigma fi(x_i - \bar{x})^2}{n} = \frac{1374}{30} = 45.8$

Standard deviation $\sigma = \sqrt{45.8} = 6.77$

PRACTICE QUESTIONS

1.Find the mean deviation about the mean for the 38, 70, 48, 40, 42, 55, 63, 46, 64, 45.

2. Find the mean deviation about the mean for the 3, 6, 10, 4, 9, 10.

3. Find the mean deviation about median for the data 4, 6, 9, 3, 10, 13, 2.

4. Find the mean deviation about median for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

5. Find the variance and standard deviation for the data 6, 7, 10, 12, 13, 4, 8, 12.

6. Find the mean deviation about the mean for the following continuous distribution.

Marks	0 - 10	10 - 20	20 - 30	30 - 40	40 - 50	50 - 60	60 - 70
Num- suts.	6	5	8	15	7	6	3

7. Find the mean deviation about the mean for the following continuous distribution.

Sales	40 - 50	50 - 60	60 - 70	70 - 80	80 - 90	90 - 100
Num- compa ines	5	15	25	30	20	5

8. The mean of 5 observations is 4.4, their variance is 8.24. If three observations are 1, 2 and 6, then find the other two observations.

9. The arithmetic mean and standard deviation of a set of 9 items are 43 and 5 respectively. If an item of value 63 is added to that set, find the new mean and standard deviation of 10 items.









షిర్డీ సాయి మందిరంలో భక్తులు

- అంబరాన్నంటిన సంబురాలు
- శుభాకాంక్షలు తెలుపుకుంటూ పలకరింపులు
- భక్తులతో పోటెత్తిన ఆలయాలు
- రుద్రేశ్వరుడికి సామూహిక అభిషేకాలు



ఆలయాల్లో 'నూతన' వేడుక



వరంగల్ కల్చరల్, జనవరి 01 : నూతనం ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని ఇస్తుంది. నూతన సంవత్సర తొలి రోజైన సోమవారం కూడా ప్రజల్లో ఆనందాన్ని వెదజల్లింది. హ్యాపీ న్యూయర్ అంటూ ఒకరికొకరు పలకరించుకుంటూ విషెస్ చెప్పుకున్నారు. కేకులు కట్ చేసి స్వీట్లు పంచుకొని ఆప్యాయతను చాటుకున్నారు. అభివాదాలు, ఆలింగనాలు, అలయ్‌బలాయ్‌లతో తన్మయత్వం చెందారు. కొందరు సమీపంలోని ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు, అర్చనలు చేసి భక్తితత్వంలో మునిగిపోయారు. ఈ కొత్త సంవత్సరంలో అంతా శుభాలు కలగాలని స్వామిఅమ్మవార్లను వేడుకున్నారు.

భక్తులతో పోటెత్తిన ఆలయాలు

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లాలోని సుప్రసిద్ధ ఆలయాలన్ని భక్తులతో పోటెత్తాయి. కొత్త సంవత్సరంతో పాటు సోమవారం కూడా కలిసి రావడంతో శివాలయాల్లో భక్తులు కిక్కిరిసి పోయారు. నగరంలోని చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయం, భద్రకాళి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే దైవదర్శనం కోసం భక్తులు బారులు తీరారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ కమిటీలు ఏర్పాట్లు చేశాయి.

రుద్రేశ్వరుడికి సామూహిక అభిషేకాలు

చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రధానార్చకుడు గంగు ఉపేంద్ర శర్మ, వేద పండితులు గంగు మణికంఠశర్మ ఆధ్వర్యంలో మూలగణపతికి ఆరాధన నిర్వహించారు. లోక కల్యాణార్థం ఏకాదశ రుద్రాభిషేకాలు,112 మంది దంపతులచే సామూహిక రుద్రాభిషేకాలు గావించారు. రాత్రి పొద్దు పోయే వరకు కూడా భక్తులు తరలి రావడంతో ఆలయ పరిసరాలు సందడిగా కనిపించాయి. గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు వెంకటేశ్వర్‌రావు, ఏసీపీలు రాజేంద్రప్రసాద్, చైతన్యకుమార్, 6ఎంఎం జడ్జి వీరనాగేశ్వర్ తదితరులు రుద్రేశ్వరుడిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో రాజేందర్‌రావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అర్చకులు సందీప్‌శర్మ, ప్రణవ్‌శర్మ పూజలు జరిపారు.

షిర్డీ సాయి మందిరంలో

హన్మకొండ ఏషియన్‌మాల్ సమీపంలోని శ్రీ షిర్డీ సాయి మందిరంలోని సాయినాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు కిషోర్‌శర్మ, మణిశర్మ, సుమన్‌శర్మ ఆధ్వర్యంలో సాయిబాబాను ప్రత్యేకంగా అలంకరించి పూజారాధనలు జరిపించారు. కార్యక్రమంలో చైర్మన్ హరగోపాల్, ట్రస్టీలు నిమ్మల శ్రీనివాస్, డాక్టర్ సురేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పలు ఆలయాల్లో..

కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. హన్మకొండ పద్మాక్షి ఆలయం, సిద్దేశ్వర ఆలయం, చిన్న కోవెల, శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయం, ఎక్సైజ్ కాలనీ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం, అదాలత్ సమీపంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం, బాలసముద్రం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం, పోస్టల్ కాలనీ అభయాంజనేయస్వామి ఆలయం, సహకారనగర్‌లోని వల్లభ గణపతి దేవాలయం, రెవెన్యూ కాలనీలో రామాలయం, ఎన్జీవోస్‌కాలనీ రామచంద్రస్వామి ఆలయం, కాజీపేటలోని శ్వేతార్కమూలగణపతి ఆలయం, వరంగల్‌లోని కాశీ విశ్వేశ్వరాలయం, గోవిందరాజు స్వామి ఆలయం, దుర్గేశ్వరాలయం, ఎంజీఎం సమీపంలోని రాజ రాజేశ్వరీ ఆలయం, వేణుగోపాల స్వామి ఆలయం, గీతామందిర్, ములుగురోడ్‌లోని దత్తక్షేత్రం, వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయం, మెట్టుగుట్టలోని మెట్టు రామ లింగేశ్వర స్వామి ఆలయంతో పాటు పలు ఆలయాలకు భక్తులు తరలివచ్చి నూతన ఏడాదిలో శుభాలు కలగాలని స్వామి అమ్మవార్లను వేడుకున్నారు.



భద్రకాళి దేవాలయంలో భక్తులు



భద్రకాళి ఆలయంలో..

చారిత్రాత్మక భద్రకాళి ఆలయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి వేలాది మంది భక్తులు రావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసి పోయాయి. ఈవో ఆర్ సునీత, ఆలయ సూపరింటెండెంట్ విజయ్ కుమార్, హరినాథ్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



దేశాన్ని పట్టిపీడించే సమస్యలను వివరిస్తూనే, వాటికి పరిష్కారాలు చూపుతూ ముగ్గు వేశారు పరకాలకు చెందిన వెల్లంకి శోభారాణి వీరేశం దంపతులు. పద్మావతి చిత్ర సమస్య కన్నా, దేశంలో అధిక సమస్యలు ఉన్నాయని ముగ్గు ద్వారా వివరించారు.
- పరకాల/నమస్తే తెలంగాణ





వేయిస్తంభాల గుడిలో భక్తులు, పూజలు



ఎంజీఎం సమీపంలో రాజరాజేశ్వర ఆయలంలో అమ్మవారికి లక్షపూలార్చన










షిర్డీ సాయి మందిరంలో భక్తులు

- అంబరాన్నంటిన సంబురాలు
- శుభాకాంక్షలు తెలుపుకుంటూ పలకరింపులు
- భక్తులతో పోటెత్తిన ఆలయాలు
- రుద్రేశ్వరుడికి సామూహిక అభిషేకాలు



ఆలయాల్లో 'నూతన' వేడుక



వరంగల్ కల్చరల్, జనవరి 01 : నూతనం ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని ఇస్తుంది. నూతన సంవత్సర తొలి రోజైన సోమవారం కూడా ప్రజల్లో ఆనందాన్ని వెదజల్లింది. హ్యాపీ న్యూయర్ అంటూ ఒకరికొకరు పలకరించుకుంటూ విషెస్ చెప్పుకున్నారు. కేకులు కట్ చేసి స్వీట్లు పంచుకొని ఆప్యాయతను చాటుకున్నారు. అభివాదాలు, ఆలింగనాలు, అలయ్‌బలాయ్‌లతో తన్మయత్వం చెందారు. కొందరు సమీపంలోని ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు, అర్చనలు చేసి భక్తితత్వంలో మునిగిపోయారు. ఈ కొత్త సంవత్సరంలో అంతా శుభాలు కలగాలని స్వామిఅమ్మవార్లను వేడుకున్నారు.

భక్తులతో పోటెత్తిన ఆలయాలు

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లాలోని సుప్రసిద్ధ ఆలయాలన్ని భక్తులతో పోటెత్తాయి. కొత్త సంవత్సరంతో పాటు సోమవారం కూడా కలిసి రావడంతో శివాలయాల్లో భక్తులు కిక్కిరిసి పోయారు. నగరంలోని చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయం, భద్రకాళి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే దైవదర్శనం కోసం భక్తులు బారులు తీరారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ కమిటీలు ఏర్పాట్లు చేశాయి.

రుద్రేశ్వరుడికి సామూహిక అభిషేకాలు

చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రధానార్చకుడు గంగు ఉపేంద్ర శర్మ, వేద పండితులు గంగు మణికంఠశర్మ ఆధ్వర్యంలో మూలగణపతికి ఆరాధన నిర్వహించారు. లోక కల్యాణార్థం ఏకాదశ రుద్రాభిషేకాలు,112 మంది దంపతులచే సామూహిక రుద్రాభిషేకాలు గావించారు. రాత్రి పొద్దు పోయే వరకు కూడా భక్తులు తరలి రావడంతో ఆలయ పరిసరాలు సందడిగా కనిపించాయి. గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు వెంకటేశ్వర్‌రావు, ఏసీపీలు రాజేంద్రప్రసాద్, చైతన్యకుమార్, 6ఎంఎం జడ్జి వీరనాగేశ్వర్ తదితరులు రుద్రేశ్వరుడిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో రాజేందర్‌రావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అర్చకులు సందీప్‌శర్మ, ప్రణవ్‌శర్మ పూజలు జరిపారు.

షిర్డీ సాయి మందిరంలో

హన్మకొండ ఏషియన్‌మాల్ సమీపంలోని శ్రీ షిర్డీ సాయి మందిరంలోని సాయినాధుడికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు కిషోర్‌శర్మ, మణిశర్మ, సుమన్‌శర్మ ఆధ్వర్యంలో సాయిబాబాను ప్రత్యేకంగా అలంకరించి పూజారాధనలు జరిపించారు. కార్యక్రమంలో చైర్మన్ హరగోపాల్, ట్రస్టీలు నిమ్మల శ్రీనివాస్, డాక్టర్ సురేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పలు ఆలయాల్లో..

కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. హన్మకొండ పద్మాక్షి ఆలయం, సిద్దేశ్వర ఆలయం, చిన్న కోవెల, శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయం, ఎక్సైజ్ కాలనీ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం, అదాలత్ సమీపంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం, బాలసముద్రం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం, పోస్టల్ కాలనీ అభయాంజనేయస్వామి ఆలయం, సహకారనగర్‌లోని వల్లభ గణపతి దేవాలయం, రెవెన్యూ కాలనీలో రామాలయం, ఎన్జీవోస్‌కాలనీ రామచంద్రస్వామి ఆలయం, కాజీపేటలోని శ్వేతార్కమూలగణపతి ఆలయం, వరంగల్‌లోని కాశీ విశ్వేశ్వరాలయం, గోవిందరాజుస్వామి ఆలయం, దుర్గేశ్వరాలయం, ఎంజీఎం సమీపంలోని రాజ రాజేశ్వరీ ఆలయం, వేణుగోపాలస్వామి ఆలయం, గీతామందిర్, ములుగురోడ్‌లోని దత్తక్షేత్రం, వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయం, మెట్టుగుట్టలోని మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయంతో పాటు పలు ఆలయాలకు భక్తులు తరలివచ్చి నూతన ఏడాదిలో శుభాలు కలగాలని స్వామి అమ్మవార్లను వేడుకున్నారు.



భద్రకాళి దేవాలయంలో భక్తులు



భద్రకాళి ఆలయంలో..

చారిత్రాత్మక భద్రకాళి ఆలయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి వేలాది మంది భక్తులు రావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసి పోయాయి. ఈవో ఆర్ సునీత, ఆలయ సూపరింటెండెంట్ విజయ్ కుమార్, హరినాధ్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



దేశాన్ని పట్టిపీడించే సమస్యలను వివరిస్తూనే, వాటికి పరిష్కారాలు చూపుతూ ముగ్గు వేశారు పరకాలకు చెందిన వెల్లంకి శోభారాణి వీరేశం దంపతులు. పద్మావతి చిత్ర సమస్య కన్నా, దేశంలో అధిక సమస్యలు ఉన్నాయని ముగ్గు ద్వారా వివరించారు.
– పరకాల/నమస్తే తెలంగాణ





వేయిస్తంభాల
గుడిలో భక్తులు, పూజలు



ఎంజీఎం సమీపంలో
రాజరాజేశ్వర ఆయలంలో అమ్మవారికి లక్షపూలార్చన




12. రిఫ్రిజిరేటర్లలో నిలువ ఉంచిన పండ్లు, కూరగాయలు, గుడ్లు ఎక్కువ కాలం పాడవకుండా ఉంటాయి. ఎందుకు? (ఏఎస్-2)
13. నిర్మాణక్రియ, విచ్ఛిన్నక్రియకు సరైన ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
14. పీల్చేగాలిలో ఆమ్లజని, నత్రజని ఎంత శాతం ఉంటాయి? వదిలే గాలిలో ఆ వాయువులు తక్కువగా ఉండటానికి కారణం? (ఏఎస్-1)
15. కేంద్రకపూర్వ జీవుల్లో మైటోకాండ్రియా లేనప్పటికీ శక్తి ఉత్పత్తి అవుతుంది? ఎలా? (ఏఎస్-2)

శ్వాసాంగం	శ్వాసక్రియ విధానం	జరుపుకునే జీవి
చర్మం	చర్మీయ శ్వాసక్రియ	అమీబా, కప్ప, వానపాము, జలగ
మొప్పలు	జల శ్వాసక్రియ	కప్ప, చేప, టాడ్‌పోల్, రొయ్య, పీత
ఊపిరితిత్తులు	పుపుస శ్వాసక్రియ	కప్ప, పక్షులు, సరీసృపాలు, క్షీరదాలు
వాయునాళం	వాయునాళ శ్వాసక్రియ	కీటకాలు

పై పట్టికలో ఉన్న సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పుపుస శ్వాసక్రియ విధానంలో సహాయపడే శ్వాసాంగం ఏది?
బి) ఒకటి కన్నా ఎక్కువ శ్వాసాంగాలు కలిగిన జీవి ఏది?
సి) బొద్దింకలో శ్వాసక్రియకు సహకరించు నిర్మాణం ఏది?
డి) జలచర జీవులలో ఏ భాగాలు శ్వాసక్రియకు తోడ్పడతాయి?

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

ఏ జీవిలో ఆస్యకుహరం అదనపు శ్వాసావయవం?

పోషణ - ఆహార సరఫరా వ్యవస్థ

4 మార్కుల ప్రశ్నలు

1. ఆకులలో పిండి పదార్థం ఏర్పడుతుందని రుజువుచేసే ప్రయోగంలో వాడే రసాయనాలను తెలిపి, ప్రయోగ ఫలితాలను వివరించండి? (ఏఎస్-3)
2. కిరణజన్య సంయోగక్రియలో కాంతి, నిష్కాంతి చర్యలు జరిగే క్రమాన్ని నీకు తెలిసిన విధానంలో రాయండి? (ఏఎస్-1)
3. మానవుని జీర్ణవ్యవస్థ ఫ్లో చార్టు సహకారంతో మార్గాన్ని తెలుపుతూ ఆహారం పొందే మార్పులను ఊహించి వివరించండి? (ఏఎస్-3)
4. పట్టికలో ఇచ్చిన సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి? (ఏఎస్-4)


విటమిన్	లోపంతో వచ్చే వ్యాధి	లభించే పదార్థాలు
విటమిన్-సి	స్కర్వీ	పుల్లని పండ్లు, ఉసిరి, జామ, ఆకుకూరలు
విటమిన్ - $బి_{12}$	హానికర రక్తహీనం	జీర్ణవ్యవస్థలో ఉండే బ్యాక్టీరియా
విటమిన్ – డి	రికెట్స్	కాలేయం, గుడ్లు, సూర్యకాంతి
విటమిన్ – $బి_2$	గ్లాసైటిస్	పాలు, గుడ్లు, మూత్రపిండం, ఆకుకూరలు

ఎ) పుల్లని పండ్లలో అధికంగా లభించే విటమిన్ ఏది?
బి) సూర్యకాంతి ఏ విటమిన్‌కు ప్రధాన ఆధారం?
సి) సయనోకొబాలమిన్‌ను ఏవి తయారు చేస్తాయి?
డి) నాలుక పెచ్చడం, నోటి మూలలు పగలడం ఏ వ్యాధి లక్షణాలు?

5. పోషకాహారలోప వ్యాధులు చిన్నపిల్లల్లో అధికంగా ఎందుకు కలుగుతాయో వివరించి క్వాషియార్కర్, మెరాస్మస్ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు తెలపండి? (ఏఎస్-1)
6. పిండి పదార్థంపై లాలాజల ప్రభావాన్ని తెలిపే ప్రయోగాన్ని పెరిస్టాలిక్ చలనాన్ని వివరిస్తూ పేర్కొనండి? (ఏఎస్-3)

2 మార్కుల ప్రశ్నలు

1. స్థూలకాయత్వంతో బాధపడుతున్నాడు. ఊబకాయం ఎందుకు సంభవిస్తుంది? నివారణ చర్యలు తెలపండి? (ఏఎస్-1)
2. నోటిలో ఆహారం సరళీకృతం కావడానికి ఉన్న అనుకూలనాలు ఏవి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియకు అవసరాన్ని, బాహ్య అంతర కారకాలను సమీకరణం సహకారంతో వివరించండి? (ఏఎస్-1)
4. క్లోమగ్రంథిని మిశ్రమ గ్రంథి అని నీవు ఏ విధంగా సమర్థిస్తావు?
5. కింది పటంలోని ఎ, బి, సి లను గుర్తించండి?



6. మొక్కల ప్రాముఖ్యత ఈ ఆవరణ వ్యవస్థలో అత్యధికంగా ఉంది. దీనిని సమర్థించడానికి మొక్కల పెంపకానికి సంబంధించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-6)
7. నీకు సంబంధించిన, నీవు గమనించిన జీర్ణవ్యవస్థ, కాలేయ సంబంధ వ్యాధుల గురించి గ్యాస్ట్రో ఎంటరాలజి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు?(ఏఎస్-2)
8. కస్కూటా మొక్కలో నీవు గుర్తించిన ప్రత్యేక లక్షణాలు, పరాన్న జీవపోషణకు ఏ విధంగా అనుకూలిస్తాయో రాయండి?(ఏఎస్-4)


1 మార్కు ప్రశ్నలు

1. క్లైమ్ అంటే ఏమిటి? మానవ జీర్ణవ్యవస్థలో ఇది ఎక్కడ ఏర్పడుతుంది? (ఏఎస్-1)
2. స్వయం పోషకాలు అంటే ఏమిటి? ఉదాహరణలివ్వండి. (ఏఎస్-1)
3. పరపోషకాలు అంటే ఏమిటి? ఏ మొక్కలు ఈ లక్షణాన్ని ప్రదర్శిస్తాయి? (ఏఎస్-1)
4. ఫొటోఫాస్ఫారిలేషన్ ఏ క్రియలో జరుగుతుంది? (ఏఎస్-1)
5. కింది పటం చిన్నపేగులోని ఒక భాగం. దీని పేరేమిటి? (ఏఎస్-5)



పదో తరగతి ప్రత్యేకం జీవశాస్త్రం

6. కిరణజన్య సంయోగక్రియలో ఆమ్లజని వెలువడటాన్ని నిరూపించే ప్రయోగంలో హైడ్రిల్లా మొక్కలను ఉపయోగించడానికి కారణాలు ఏవి? (ఏఎస్-3)
7. జీర్ణ గ్రంథుల్లో అతిపెద్ద గ్రంథి ఏది? దాన్నుంచి ఏ ఎంజైములు విడుదలవుతాయో రాయండి? (ఏఎస్-1)
8. కింది పటంలోని భాగాలను గుర్తించండి?



9. రోగికి తక్షణశక్తిని ఇవ్వడం గురించి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)

శ్వాసక్రియ - శక్తి ఉత్పాదన సంస్థ

4 మార్కుల ప్రశ్నలు

1. వాయు ప్రసార మార్గం దాని ప్రాముఖ్యత


నాసికాకుహరం	వాయువును వడపోస్తుంది, దుమ్ము, ధూళి వేరవుతాయి.
స్వరపేటిక	స్వర తంత్రులుంటాయి, మాట్లాడటం, పాటలు పాడటం చేస్తాయి.
వాయునాళం	ఊపిరితిత్తుల వరకు గాలిని తీసుకెళ్లేమార్గం
వాయుకోశ గోణులు	వాయు మార్పిడి జరుగుతుంది, చాలా చిన్న ప్రమాణాలు.

పై పట్టికలోని సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పీల్చేగాలిలో దుమ్ము, ధూళి ఎక్కడ వడపోయబడతాయి?
బి) చక్కగా పాటలు పాడటానికి, మాట్లాడటానికి సహకరించే నిర్మాణం ఏది?
సి) వాయునాళానికి మరో పేరు?
డి) ఊపిరితిత్తులకు ప్రమాణాలు అని వేనినంటారు?


2. మానవునిలో శ్వాసక్రియ జరుగడానికి ఉపజిహ్విక, పక్కటెముకలు, డయాఫ్రమ్ ఏవిధంగా సహకరిస్తాయో ఊహించి రాయండి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియ, శ్వాసక్రియకు మధ్య భేదాలు రాయండి? (ఏఎస్-1)
4. శ్వాసక్రియ ప్రాముఖ్యతను వివరిస్తూ మొక్కల్లో ఉన్న శ్వాసక్రియ యంత్రాంగాన్ని వివరించండి? (ఏఎస్-1)
5. వాయుగోణుల్లో శ్వాస వాయువుల మార్పిడికి వ్యాపన పద్ధతి ఎలా సహకరిస్తుం దో పట సహాయంతో వివరించండి? వాయుగోణు లు సక్రమంగా పనిచేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏవి? (ఏఎస్-5)
6. కణశ్వాసక్రియ అంటే ఏమిటి? అది జరుగడంలో కణంలోని ఏ భాగం ప్రముఖపాత్ర వహిస్తుంది? దానికి సంబంధించి నీకు తెలిసిన అంశాలు తెలపండి?
7. మానవుని వాయుప్రసార మార్గంలోని భాగాలు, వాటి విధులను వివరించండి? (ఏఎస్-1)

2 మార్కుల ప్రశ్నలు

1. కింది పటంలో బాణాలు సూచిస్తున్న భాగాలు గుర్తించండి? (ఏఎస్-5)




2. వాయుగోణులలో వాయువుల మార్పిడి విషయమై నీవు తెలుసుకున్న విషయాలు ఏవి? (ఏఎస్-2)
3. వాయుగత వేర్ల ఆవశ్యకతను తెలుపుతూ ఈ రకమైన వేళ్లు ఏ మొక్కలో గమనించారో తెల్పండి? (ఏఎస్-1)
4. మైటోకాండ్రియాను కణశక్త్యాగారం అని ఎందుకంటారు? మైటోకాండ్రియా నిర్మాణంలో ముడుతలుపడిన భాగం పేరు, దాని విధి తెల్పండి? (ఏఎస్1)
5. గుట్కా వాడకం, పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి ప్రమాదమని నీ బాధ్యతగా భావించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-3)
6. ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, నివారణ చర్యల గురించి డాక్టర్‌ను ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)
7. కింది పటంలో ఎ, బి స్థానంలో ఉండాల్సిన భాగాలేవి? (ఏఎస్-5)



మహమ్మద్ సలీం షరీఫ్
మండల విద్యాధికారి, నడిగూడెం.
సూర్యాపేట జిల్లా -
9948506786.



8. ఏ వాయువు సున్నపునీరు రంగును పాలవలె తెల్లగా మారుస్తుంది? ఈ పరీక్షను ఏ సందర్భంలో ఉపయోగిస్తారు? (ఏఎస్-3)
9. కిణ్వనం లేదా పులియడం అనేది ఏ రకమైన శ్వాసక్రియగా నీవు భావిస్తావు? ఏవైనా రెండు ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
10. క్లోరోఫిల్, హిమోగ్లోబిన్ మధ్య ఉండే అణువులు ఏవి? అవి ఏ విధంగా ఉపయోగపడతాయి? (ఏఎస్-1)
11. శ్వాసక్రియ విధానంలో డయాఫ్రమ్, పక్కటెముకల పాత్రను నీవు ఏ విధంగా అభినందిస్తావు? (ఏఎస్-6)
12. ఉపజిహ్విక విధిని నీవు అతి ప్రధానమైనదిగా ఊహిస్తే అది సమంజసమేనని ఎలా సమర్థిస్తావు? (ఏఎస్-2)
13. పక్క పటంలోని రెండు పరీక్ష నాళికలలో ఏవి నింపబడి ఉన్నాయి?



1 మార్కు ప్రశ్నలు


1. లెవోయిజర్ తన ప్రయోగం ద్వారా విడిచే గాలిలో ఏ వాయువు ఉంటుందని తెలియజేశాడు? (ఏఎస్-1)
2. ఊపిరితిత్తుల క్రియాత్మక, నిర్మాణాత్మక ప్రమాణంగా దేనిని భావిస్తావు? (ఏఎస్-1)
3. స్వరపేటికను శబ్దపేటిక అనడాన్ని సమర్థిస్తూ వ్యాఖ్య రాయండి? (ఏఎస్-1)
4. రాత్రిపూట చెట్ల కింద పడుకోవద్దని పెద్దలు అంటుంటారు దానికి గల శాస్త్రీయ కారణం ఊహించి రాయండి? (ఏఎస్-2)
5. మానవ కండరాలలో ఏ ఆమ్లం చేరడం వల్ల అది కండర నొప్పికి దారి తీస్తుంది? (ఏఎస్-1)
6. అవాయు శ్వాసక్రియ ప్రయోగంలో వేడిచేసి చల్లార్చిన గ్లూకోజ్‌ను ఎందుకు ఉపయోగిస్తారు. ఊహించి తెల్పండి? (ఏఎస్-2)
7. శ్వాసక్రియ అనేది ఒక విధమైన దహనక్రియ అని ఏ శాస్త్రవేత్త పేర్కొన్నారు? (ఏఎస్-1)
8. శీతాకాలంలో చలికోటు వేసుకున్నప్పుడు వెచ్చగా ఉంటుంది? కారణం? (ఏఎస్-1)
9. మొక్కల్లో ఉండే పత్రాల్లో ముక్కు ఉంటుందని కౌశిక్ చెప్పాడు. మరి పత్రంలో ఉండే ఆ ముక్కు ఏమై ఉండవచ్చు? దాని గురించి రాయండి? (ఏఎస్-2)
10. ఆస్యకుహరం ఏ జీవిలో అదనపు శ్వాసావయవం? ఎందుకు? (ఏఎస్-1)
11. మాంగ్రూవ్ మొక్కలు దేని ద్వారా శ్వాసిస్తాయి? ఎందుకు? (ఏఎస్-1)


అంగన్‌వాడీ సెంటర్లకు కళ!

జిల్లాలోని అంగన్‌వాడీ సెంటర్లకు కళ రాబోతున్నది. ఏడాది లోపు అన్ని సెంటర్లలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు స్త్రీ, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించారు. జిల్లాలో మండలానికో కేంద్రం చొప్పన 11 సెంటర్లను మోడల్ కేంద్రాలుగా ఎంపిక చేసి, వాటిని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ కేంద్రాలకు కలెక్టర్ నిధుల నుంచి ఒక్కో అంగన్‌వాడీ కేంద్రానికి రూ.3లక్షల చొప్పన మొత్తం రూ. 33లక్షలు మంజూరు చేశారు. ప్రస్తుతం నాలుగు సెంటర్లలో పనులను ప్రారంభించగా, అవి పూర్తి కావస్తున్నట్లు ఐసీడీఎస్ అధికారులు తెలిపారు. -అర్బన్ కలెక్టరేట్, విలేకరి

- మోడల్ కేంద్రాలుగా 11 సెంటర్లు
- మండలానికోటి ఎంపిక
- మౌలిక సదుపాయాల కల్పనకు ఒక్కో సెంటర్‌కు రూ. 3లక్షలు కేటాయింపు

చిన్నారులను ఆకర్షించేలా వేసిన చిత్రాలు →






జిల్లాలో హన్మకొండ అర్బన్, వరంగల్ అర్బన్, భీమదేవరపల్లితో కలిపి మూడు ఐసీడీఎస్ ప్రాజెక్టులున్నాయి. వీటి పరిధిలో మెయిన్, మినీ అంగన్‌వాడీ సెంటర్లు కలిపి మొత్తం 799 పని చేస్తున్నాయి. వీటిలో మండలానికోటి చొప్పున మొత్తం 11 అంగన్‌వాడీ సెంటర్లను మాడల్ అంగన్‌వాడీ కేంద్రాలుగా మార్చేందుకు పనులు ప్రారంభించారు. ఇందులో భీమదేవరపల్లి మండల కేంద్రంలోని సెంటర్ నెంబర్-2, ఎల్కతుర్తి మండలం సూరారంలోని సెంటర్-3, కమలాపుర్ మండల కేంద్రంలోని సెంటర్-5లను ఎంపిక చేశారు. హసన్‌పర్తి మండలం చింతగట్టులోని సెంటర్-2, హన్మకొండ మండలం గుండ్ల సింగారం సెంటర్ -2, కాజీపేట మండలం మడికొండ సెంటర్-2, ధర్మసాగర్ మండలం ఎలుకుర్తి లోని సెంటర్-1, వేలేరు మండలం పీచరలో సెంటర్-2, ఖిలా వరంగల్ మండలం జక్కులొద్దిలోని సెంటర్, ఆరెపల్లిలోని సెంటర్ -1, ఐనవోలు మండలం వెంకటాపుర్ సెంటర్-2లను ఎంపిక చేసి పనులు ప్రారంభించారు.

మౌలిక సదుపాయాలు ఇలా..

అంగన్‌వాడీ సెంటర్ల స్థితిగతుల ఆధారంగా అధికారులు ప్రణాళికలు రూపొందించారు. నాలుగు సెంటర్లలో పనులు చివరి దశలో ఉన్నాయని, ఎంపిక చేసిన మిగిలిన సెంటర్లలో త్వరలో పనులు ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు.

పూర్వప్రాథమిక విద్య, చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందించాల్సిన పౌష్టికాహారం, సౌకర్యాలకు సంబంధించి గోడలపై బొమ్మలు వేయిస్తున్నారు. చార్టులు రాయిస్తున్నారు. పక్షులు, జంతువులు, కూరగాయలు, పండ్లు, పూల బొమ్మలు, గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గోడలపై గీయిస్తున్నారు. చిన్నారులు ఆడుకునేందుకు ఇండోర్, అవుట్ డోర్ ప్లే మెటీరియల్, ఒక టేబుల్, మూడు కుర్చీలు వేయిస్తున్నారు. ఆరోగ్యలక్ష్మి, అక్షయ పాత్ర, భోజనం తినే ముందు, తిన్న తర్వాత చేతులు కడుక్కునేందుకు వాష్‌బేషన్లు, రన్నింగ్ వాటర్‌తో పాటు సెంటర్లలో మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్లు, టీవీలు ఏర్పాటు చేస్తున్నారు. లబ్ధిదారులు కూర్చునేందుకు మ్యాట్స్, చదువుకొనేందుకు కథలు, ఇతరత్రా పుస్తకాలు అందుబాటులో ఉంచుతున్నారు. మొదటి దశలో ఎంపిక చేసిన అన్ని అంగన్‌వాడీ సెంటర్లకు కొత్త కళను కల్పించిన అనంతరం మిగిలిని అంగన్‌వాడీ సెంటర్లలో దశల వారీగా ఏడాది లోపు పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.



స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సెంటర్‌లో గోడపై రాసిన సూచనలు

మోడల్ కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నాం



కలెక్టర్ ఆమ్రపాలి ఆదేశాల మేరకు జిల్లాలో మండలానికోటి చొప్పున మూడు ప్రాజెక్టుల పరిధిలో 11 అంగన్‌వాడీ సెంటర్లను ఎంపిక చేసి పనులు ప్రారంభించాం. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు ఉపయోగపడేలా గోడలపై చార్టులు, బొమ్మలు, సూచనలు వేయిస్తున్నారు. ఇప్పటి వరకు నాలుగు అంగన్‌వాడీ సెంటర్లలో పనులు పూర్తికావచ్చాయి. మిగిలిన వాటిలో పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేస్తాం.

-ఈ శైలజాకుమారి, జిల్లా సంక్షేమాధికారి

ఇక ఓడీఎఫ్ ప్లస్..!



డంపింగ్‌యార్డు (ఫైల్)

- పైలెట్ ప్రాజెక్టుగా ఐదు గ్రామాలు
- డంపింగ్‌యార్డులు, ఇంకుడుగుంతలు, శ్మశానవాటికల నిర్మాణం
- మురుగునీటి శుద్ధీకరణ
- కంపోస్టుఎరువు తయారీ..



సుబేదారి, జనవరి 1: అధికారుల పట్టుదల, పల్లెజనం సంఘటితశక్తి కలిసి ప్రగతి పరుగులు పెట్టింది. లక్ష్యం నెరవేరింది. వంద శాతం ఓడీఎఫ్ (ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ) బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా కేంద్ర ప్రభుత్వం ఇటీవలే వరంగల్ అర్బన్ జిల్లాను ప్రకటించింది. ఈ మేరకు ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ఆమ్రపాలి అవార్డు అందుకున్నారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు నగరాన్ని తలపించేలా పల్లెజనాలకు మరిన్ని మౌలిక వసతులు కల్పించడానికి కలెక్టర్ ఆమ్రపాలి 'ఓడీఎఫ్ ప్లస్'పేరుతో ముందుకు కదిలారు. ఐదు గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి, అభివృద్ధిలో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. దీంతో జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులు గ్రామాల బాటపడుతున్నారు. ఓడీఎఫ్‌లో ఎలా అంకితభావంతో పనిచేశారో అదే ఉత్సాహంతో ఈ గ్రామాల్లో పనిచేయడానికి ప్రణాళికలు రచిస్తూ.. ప్రజల్లో చైతన్యం తెస్తున్నారు.

ఐదు గ్రామాల ఎంపిక

ఓడీఎఫ్ ప్లస్ కింద కలెక్టర్ ఆమ్రపాలి తొలుత ఐదు గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. ఇందులో కమలాపూర్ మండలంలోని శంభునిపల్లి, కన్నూరు, వంగపల్లి, మర్రిపెల్లి గూడెం, భీమదేవరపల్లి మండలంలో కన్నారం గ్రామాలున్నాయి. ఈ గ్రామాలల్లో అభివృద్ధి పనులు పూర్తి చేసి క్రమంగా మిగతా మండలాల గ్రామాలను ఓడీఎఫ్ ప్లస్‌గా ఎంపిక చేయనున్నారు. వాటినీ ప్రగతిలోకి తేవాలని నిర్ణయించారు.


ఓడీఎఫ్ ప్లస్ ఇలా..

జిల్లాలోని గ్రామీణ ప్రాంత మండలాలైన ధర్మసాగర్, హసన్‌పర్తి, భీమదేవరపల్లి, కమలాపూర్, ఎల్కతుర్తి, ఐనవోలు, వేలేరు మండలాల్లో గ్రామాలు వందశాతం ఓడీఎఫ్ సాధించాయి. ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి ఉంది. సుమారు మూడు నెలల పాటు కలెక్టర్, వివిధ శాఖల అధికారులు సర్వశక్తులు ఒడ్డి ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో జిల్లాను బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్ది, విజయం సాధించారు. ఇదే క్రమంలో ఐదు గ్రామాలను ఓడీఎఫ్ ప్లస్‌గా తీర్చిదిద్దేందుకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నిర్వహిస్తున్నట్లే తడి, పొడి చెత్తను వేరు చేయించనున్నారు. గృహ అవసరాలకు వినియోగించిన చెత్తను గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి అందజేసేలా ప్రతి ఇంటికీ డస్ట్‌బిన్‌లు, చెత్త సేకరించడానికి పారిశుద్ధ్య కార్మికులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేయనున్నారు. రోడ్ల వెంట డంపిగ్‌యార్డులు ఏర్పాటు చేసి చెత్తను ఆ యార్డుల్లో నిల్వ చేసి కంపోస్టు ఎరువుగా తయారు చేయనున్నారు. డ్రైనేజీ కాలువల ద్వారా వచ్చే మురుగునీటిని ఊరి చివరన శుద్ధిచేయనున్నారు. ప్రతి ఊరిలో శ్మశానవాటిక నిర్మించనున్నారు. ఇంకుడుగుంతలు, డంపింగ్ యార్డులు, శ్మశానవాటిలు ఉపాధిహామీ ద్వారా నిర్మించనున్నారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని తప్పక వినియోగించేలా ఆదేశించనున్నారు.

ప్రజలకు అవగాహన

ఓడీఎఫ్ ప్లస్‌పై ఎంపిక చేసిన ఐదు గ్రామాల ప్రజలకు డీఆర్‌డీవో, మండల, గ్రామస్థాయి అధికారులు అవగాహన కల్పించే పనిలో ఉన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, యువజన సంఘాల సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, విద్యావంతులతో సమావేశమై, పనులను వివరించేందుకు డీఆర్‌డీఏ, మండల అధికారులు సమాయత్తమవుతున్నారు. అవగాహన కల్పించిన తర్వాతే పనులు ప్రారంభిస్తారు.

ఓడీఎఫ్ ప్లస్‌తో గ్రామాల మార్పు



ఓడీఎఫ్ ప్లస్ పేరుతో ఐదు గ్రామాల్లో చేపట్టబోయో పనులతో మరింత మార్పు రానున్నది. ముందుగా ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజల సంఘటిత శక్తితో వందశాతం ఓడీఎఫ్ సాధించాం. అదే స్ఫూర్తితో కలెక్టర్ ఐదు గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

-రాము, డీఆర్‌డీవో

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ -నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల–సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10
TIVOLI టివోళి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM

MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM

Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM
ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM
MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN RADHIKA రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00

పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00
SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00

గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

జాతర పనుల్లో జెట్ స్పీడ్..!

- కొత్తగా నాలుగు ఇన్‌ఫిల్ట్రేషన్ వెల్స్
- జంపన్నవాగులో గతంలో నిర్మించినవి 27
- స్నానఘట్టాలకు మరమ్మతులు
- మరో 32 డ్రెస్ ఛేంజింగ్ రూమ్‌లు
- ప్రమాదాలు జరగకుండా ఇసుక లెవలింగ్
- నీటి నిల్వకు 12చోట్ల తాత్కాలిక కట్టలు
- జాతరకు ముందు లక్నవరం నుంచి నీరు



స్నానఘట్టాల పునర్నిర్మాణ పనులు

(జయశంకర్ జిల్లా ప్రతినిధి-నమస్తే తెలంగాణ) : మేడారం సమ్మక్కసారలమ్మ మహాజాతర స మీపించడంతో వివిధ ప్రభుత్వ శాఖల అధికారు లు తమ శాఖ నుంచి చేపట్టిన పనులను ముమ్మ రం చేశారు. జనవరి 15వ తేదీలోగా పనులన్నింటినీ పూర్తిచేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నా రు. నీటిపారుదల శాఖ ఇంజినీర్లు కూడా ఇదే ప నిలో ఉన్నారు. తమ శాఖ నుంచి భక్తులకు అదనంగా మరికొన్ని వసతులు కల్పించే పనుల్లో తలమునకలయ్యారు. అమ్మవార్లను దర్శించుకోవటానికి ముందు భక్తులు స్నానం ఆచరించే జంపన్నవాగులో కొత్తగా మరో నాలుగు ఇన్‌ఫిల్ట్రేషన్ వెల్స్ నిర్మిస్తున్నారు. ఈ వెల్స్ నిర్మాణ పనులు తుదిదశకు చేరాయి. తాజాగా చేపట్టిన నాలుగు వెల్స్ నిర్మాణ పనులు పూర్తయితే జంపన్నవాగులో ఇన్‌ఫిల్ట్రేషన్ వెల్స్ సంఖ్య 31కి చేరనున్నాయి. స్నానఘట్టాల వద్ద భక్తులకు పరిశుభ్రమైన నీరందించేందుకు నీటిపారుదల శాఖ గతంలో వేర్వేరుగా జంపన్నవాగులో 27ఇన్‌ఫిల్ట్రేషన్ వెల్స్ నిర్మించింది. స్నానఘట్టాల వద్ద ఏర్పాటు చేసిన బ్యాట రీ ఆఫ్ ట్యాప్స్(బీఓటి)ల ద్వారా భక్తులు స్నానం చేసేందుకు విద్యుత్ మోటార్ల సహాయంతో నీటిపారుదలశాఖ అధికారులు ఇన్‌ఫిల్ట్రేషన్ వెల్స్ నుంచి నీరు సరఫరా చేస్తున్నారు. సమ్మక్క సారలమ్మను దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకోవటానికి మేడారం వచ్చే భక్తజనం తొలుత జంపన్న వాగు వద్ద స్నానం ఆచరిస్తారు. ఇందుకోసం జంపన్న వాగుకు ఇరువైపులా 3.5కిలోమీటర్ల పొడవు నీటి పారుదల శాఖ స్నానఘట్టాలు నిర్మించింది. ఇక్కడ భక్తులు స్నానం చేసేందుకు 354 బీఓటీలను ఏర్పాటు చేసింది. తాడ్వాయి మండలంలోని మేడారంలో జనవరి 31నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు సమ్మక్కసారలమ్మ మహాజాతర జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జాతర నిర్వహణ కోసం ప్రభుత్వం రూ.80.55 కోట్లు ఇటీవల మంజూరు చేసింది. వీటిలో నుంచి నీటిపారుదల శాఖకు రూ.6.80కోట్లు కేటాయించింది. ఈ నిధులతో జాతర నిర్వహణ కోసం వివిధ పనులు చేపట్టాలని నీటి పారుదలశాఖ నిర్ణయించింది. ఇందు లో భాగంగా రూ.23.28లక్షలతో జంపన్నవాగులో కొత్తగా నాలుగు ఇన్‌ఫిల్ట్రేషన్ వెల్స్ నిర్మా ణం చేపట్టింది. ఈ వెల్స్ నిర్మాణ పనులు 80శా తం పూర్తయినట్లు ఇరిగేషన్ ఇంజినీర్లు చెబుతున్నారు. జంపన్నవాగులో గతంలో నిర్మించిన 27 ఇన్‌ఫిల్ట్రేషన్ వెల్స్ నుంచి రూ.54.62లక్షలతో మ ట్టి తొలగింపు పనులు చేపట్టారు. ఈ పనులు 90 శాతం జరిగినట్లు నీటిపారుదలశాఖ అధికారులు వెల్లడించారు. మొత్తం 31ఇన్‌ఫిల్ట్రేషన్ వెల్స్ నుం చి స్నానఘట్టాల వద్ద భక్తులు స్నానం చేసేందుకు పరిశుభ్రమైన నీరు సరఫరా చేస్తామని తెలిపారు.

పునర్నిర్మాణం..

జంపన్నవాగు ఇరువైపులా 3.5కిలోమీటర్ల పొ డవునా గతంలో నీటిపారుదలశాఖ నిర్మించిన స్నానఘట్టాల్లో కొన్ని మీటర్లు దెబ్బతింది. జంపన్నవాగులో వర్షాకాలం ఎక్కువగా నీరు ప్రవహించిన సమయంలో కొన్ని మీటర్ల పొడవునా స్నానఘట్టాల కటాఫ్ వాల్ కొట్టుకపోయింది. దీంతో ఇప్పుడు ఇరిగేషన్ ఇంజినీర్లు రూ.89.72లక్షల తో స్నానఘట్టాల పునర్నిర్మాణ పనులు చేపట్టా రు. 125మీటర్ల పొడవునా స్నానఘట్టాల వద్ద వా ల్ నిర్మిస్తున్నారు.

రూ.17.93లక్షలతో పాత బీఓటీలను స్నానఘట్టాలకు అమర్చుతున్నారు. స్నానఘట్టాల వద్ద జంపన్న వాగుకు ఇరువైపులా నీటిపారుదలశాఖ గతంలో వంద డ్రెస్ ఛేంజింగ్ రూ మ్‌లు నిర్మించింది. వీటికి తోడు తాజాగా రూ. 53.09లక్షలతో 32డ్రెస్ ఛేంజింగ్ రూమ్‌ల ని ర్మాణం చేపట్టింది. స్నానఘట్టాల వద్ద మహిళలు దుస్తులను మార్చుకోవడానికి అధికారులు ఈ రూమ్‌ల నిర్మాణానికి పూనుకున్నారు. స్నానఘట్టాల వద్ద రూ.6.03లక్షలతో ఉడెన్ బారికేడ్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మేడారంలోని శివరాంసాగర్ చెరువు వద్ద రూ.3.40 లక్షలతో మెష్‌బారికేడింగ్ నిర్మాణ పనులు చేపట్టారు.

15లోగా పనులు పూర్తి : ఇరిగేషన్ ఈఈ కృష్ణకుమార్



మేడారం సమ్మక్కసారలమ్మ మహాజాతర నిర్వహణ కోసం నీటిపారుదల శాఖ చేపట్టిన పనులన్నీ కూడా జనవరి 15లోగా పూర్తికాగలవు. గతంలో జంపన్నవాగులో నిర్మించిన 27 ఇన్‌ఫిల్ట్రేషన్ వెల్స్ నుంచి పూడిక తీత పనులు, కొత్తగా చేపట్టిన నాలుగు ఇన్‌ఫిల్ట్రేషన్ వెల్స్ నిర్మాణ పనులను జనవరి 5వ తేదీలోగా పూర్తిచేస్తాం. జంపన్నవాగులో రెడ్డిగూడెం నుంచి చిలుకలగుట్ట వర కు 12చోట్ల ఇసుక బస్తాలతో తాత్కాలిక కట్టలు నిర్మించి నీరు నిల్వ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటాం. స్నానఘట్టాల వద్ద కొత్తగా చేపట్టిన 32 డ్రెస్ ఛేంజింగ్ రూంల నిర్మాణ పనులను కూడా వారం పదిరోజుల్లో పూర్తి చేస్తాం. జంపన్నవాగులో ఎక్కడ కూడా మూడు అడుగుల లోతు మాత్రమే నీరు ఉండేలా ఇసుక లెవలింగ్ చేస్తున్నాం. ఈ పనులు జనవరి 5లోగా పూర్తికాగలవు. మహాజాతర ప్రారంభం కావటానికి ముందే జంపన్నవాగులోకి నీరు చేరేలా లక్నవరం చెరువు నుంచి విడుదల చేస్తాం.

12చోట్ల కట్టలు..

జంపన్నవాగులో మహాజాతర జరిగే సమయంలో నీటి నిల్వ కోసం 12చోట్ల ఇసుక బస్తాలతో తాత్కాలిక కట్టలు నిర్మించాలని నీటిపారుదలశాఖ అధికారులు నిర్ణయించా రు. నార్లాపూర్ నుంచి మేడారం చేరుకునే రహదారిలో జంపన్నవాగుపై ఉన్న వంతెనలకు పైభాగంలో నాలుగు, కింది భాగాన ఎనిమిది కట్టలు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రూ.1.02కోట్లతో జంపన్నవాగులో 12చోట్ల ఇసుక బస్తాలతో తాత్కాలిక కట్టలు నిర్మించే పనిలో ఉ న్నారు. 250నుంచి 300మీటర్లకు ఒకటి చొప్పున ఈ క ట్టలు నిర్మించటానికి ప్రతిపాదనలు చేశారు. తాత్కాలిక కట్ట లు నిర్మించే పనులు ఇంకా ప్రారంభం కాలేదు. జంపన్నవాగులో రెడ్డిగూడెం నుంచి చిలుకలగుట్ట వరకు నీ రు ని ల్వ ఉండేలా ఈ కట్టలు నిర్మిస్తారు. మూడు అడుగులకు మించకుండా నీరు నిల్వ ఉండేలా 12కట్టలను జనవరి 15 లోపు నిర్మించనున్నట్లు ఇరిగేషన్ ఇంజినీర్లు చెబుతున్నా రు. భక్తులు ప్రమాదాలకు గురికాకుండా జంపన్నవాగులో రూ.36.05లక్షలతో నీటిపారుదలశా ఖ అధికారులు ఇసు క లెవలింగ్ పనులు చేపట్టారు. వాగులో ఒక చో ట లోతు, మరోచోట ఎత్తు ఉంటే స్నానం కోసం జంపన్నవాగులోకి దిగే భక్తులు ప్రమాదంబారిన పడకుండా ఒకే లెవల్ ఉండేలా వాగులోని ఇసుకను డోజర్‌లతో లెవలింగ్ చేస్తున్నారు. మహాజాతర ప్రా రంభం కావటానికి కొద్దిరోజుల ముందు లక్నవరం చెరువు నుంచి జంపన్నవాగులోకి నీరు వదలాలనే ఆలోచనలో ఇరిగేషన్ ఇంజినీర్లు ఉన్నారు.

జంపన్నవాగులో ఇసుక లెవలింగ్ చేస్తున్న దృశ్యం



ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతి



ధర్మసాగర్, జనవరి 01: ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ ఇంజిన్ బోల్తాపడి డ్రైవర్ మృతిచెందాడు. ఎస్సై కుమారస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పెద్దపెండ్యాల గ్రామానికి చెందిన మోర్తల వినయ్‌కుమార్‌రెడ్డి (24) ఇదే గ్రామానికి చెందిన నిమ్మ శ్రీనివాసురెడ్డికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. సోమవారం సింగసానికుంట సమీపంలో పోలం దున్ని ఇంటికి వస్తున్న క్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి పోలంలోకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ మోర్తల వినయ్‌కుమార్‌రెడ్డి అక్కడిక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతదేహానికి పంచనామ నిర్వహించి పోస్టు మార్టం కోసం ఎంజీఎంకు తరలించారు. తండ్రి రవీందర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నూతన సంవత్సర వేడుకల్లో విషాదం

పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి మృతి

మట్టెవాడ, జనవరి 01: నూతన సంవత్సర వేడుకల్లో విషాదం నెలకొంది. మిత్రులతో కలిసి రాత్రంతా సరదాగా గడిపిన యువకుడు సోమవారం ఉదయమే విగతజీవిగా మారడంతో మిత్రులతో పాటు కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. మట్టెవాడ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎం రవికుమార్ కథనం ప్రకారం.. వరంగల్ నగరంలోని రామన్నపేటకు చెందిన యంజాల తేజ(21) మిత్రులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నాడు. సోమవారం ఉదయం అతని మిత్రుడు హరితో కలిసి ములుగురోడ్ వైపు బైక్‌పై వెళ్తున్నారు. ఈ క్రమంలో వరంగల్ సెంట్రల్ జైల్ సమీపంలో వెనుక నుంచి వచ్చిన లారీ వారిని ఢీకొట్టింది. బండి నడుపుతున్న హరి గాయపడగా వెనుక కూర్చున్న తేజ తలపై నుంచి లారీ వెళ్లడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ మేరకు తేజ తండ్రి కుమారస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రవికుమార్ తెలిపారు. మృతుడు రాంపూర్‌లోని వీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్నట్లు బంధువులు తెలిపారు.

నిరుద్యోగులకు చిరు ఆశ

- ఎంప్లాయిమెంట్ కార్డుల పునరుద్ధరణకు అనూహ్య స్పందన
- 17 సంవత్సరాల వరకు అవకాశం
- ఉమ్మడి జిల్లాల్లో 3, 577 కార్డుల రెన్యువల్
- ఆనందం వ్యక్తం చేస్తున్న నిరుద్యోగులు
- సువర్ణ అవకాశంగా అభివర్ణిస్తున్న విశ్లేషకులు

పోచమ్మమైదాన్, జనవరి 01: ఎంప్లాయిమెంట్ కార్డుదారులకు ఎన్నడు లేని విధంగా ఈసారి మంచి అవకాశం కల్పించారు. ల్యాప్స్ అయిన ఎంప్లాయిమెంట్ కార్డుల రెన్యువల్ కోసం అధికారుల చుట్టూ తిరుగకుండా కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగ అభ్యర్థులకు ఆసరాగా నిలిచింది. దీనికి తోడు తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు తోడ్పాటు అందించడంతో అభ్యర్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పలు రకాల కారణాలతో సకాలంలో చాలా మంది అభ్యర్థులు తమ ఎంప్లాయిమెంట్ కార్డులను రెన్యువల్ చేయించుకోలేకపోతారు. దీంతో ఎంప్లాయిమెంట్ కార్డు జోలికి వెళ్లకుండా ప్రైవేట్ ఉద్యోగాలతో, నిరుద్యోగంతో కాలం గడుపుతుంటారు.

17 సంవత్సరాల వరకు అవకాశం..

ల్యాప్స్ అయిన ఎంప్లాయిమెంట్ కార్డులను తిరిగి పునరుద్ధరణ చేసుకునేందుకు ఒకేసారి 17 సంవత్సరాల అవకాశం కల్పించారు. 2000 సంవత్సరం జనవరి 01 నుంచి 2017 సంవత్సరం డిసెంబర్ 31 వరకు వెసులుబాటు కల్పించడంతో చాలా మంది నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ ఏడాది జూలై 01 నుంచి డిసెంబర్ 31 వరకు ఆరునెలల పాటు ఎంప్లాయిమెంట్ కార్డులను రెన్యువల్ చేయించుకునే సమయాన్ని ఇవ్వడంతో నిరుద్యోగ అభ్యర్థులకు కలిసి వచ్చింది. గతంలో ల్యాప్స్ అయిన ఎంప్లాయిమెంట్ కార్డుల రెనివల్‌కు రెండు నెలల సమయం మాత్రమే కేటాయించేవారిని అధికారులు చెబుతున్నారు. ఈసారి ప్రభ్వుత్వం మంచి అవకాశం కల్పించడంతో అధిక సంఖ్యలో రెన్యువల్ చేయించుకున్నారని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం అభ్యర్థుల వయోపరిమితిని పెంచడంతో అభ్యర్థులకు మరింత కలిసి వచ్చింది. ఓసీలకు 44 సంవత్సరాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 49 సంవత్సరాలకు తెలంగాణ ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది

అభ్యర్థులకు ఎంతో ఉపయోగం

ల్యాప్స్ అయిన కార్డుల పునరుద్ధరణకు ప్రభుత్వం ఒకేసారి 17 సంవత్సరాల అవకాశం కల్పిండచడంతో నిరుద్యోగ అభ్యర్థులకు ఎంతో ఉపయోగం కలిగింది. నిరుద్యోగల నుంచి కూడా అనూహ్య స్పందన ఏర్పడింది. ల్యా ప్స్ కార్డుల రెన్యువల్ చివరి తేదీ ఆదివారం అయినప్పటికీ సిబ్బంది వచ్చి పనులు నిర్వర్తించారు.

రీజినల్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ ఎల్లయ్య

ఆరునెలల్లో 3,577 కార్డులకు మోక్షం

ప్రభుత్వం 2000 సంవత్సరం నుంచి 2017 సంవత్సరం మధ్యలో లాప్స్ అయిన ఎంప్లాయింట్ కార్డుల పునరుద్ధరణకు అవకాశం కల్పించారు. ఉమ్మడి వరంగల్ పరిధిలో 3, 577 ఎంప్లాయిమెంట్ కార్డులను రెన్యువల్ చేశారు.అర్బన్‌లో 2,136 కార్డులు, రూరల్‌లో 667 కార్డులు, భూపాలపల్లిలో 192 కార్డులు, మహబుబాబాద్‌లో 369 కార్డులు, జనగామలో 213 కార్డులు రెన్యువల్ చేశారని ఆఫీసర్లు ఎం ఎల్లయ్యా, నిరుపమ, దేవేందర్‌రావు, రామకృష్ణ, త్రినాధ్‌రెడ్డి తెలిపారు.

సీనియారిటీ కలిసి వస్తోంది

ఇంటర్మీడియట్ ఫెయిలైన తాను 1990లోనే ఎం ప్లాయిమెంట్ కార్డు తీశాను. తర్వాత 2000 సంవత్స రం దాటిన తర్వాత కార్డును రెన్యువల్ చేయించడం మరిచిపోయాను. సెక్యూరిటీ గార్డు పనిచేస్తూ 45 సం వత్సరాల వరకు వచ్చాను. ఇప్పుడు తెలంగాణ ప్ర భు త్వం 49 సంవత్సరాలకు వయోపరిమితి పెంచడంతో నాకు ఆశ కలిగింది. కార్డు రెన్యువల్‌తో ఎక్కడైన ఉద్యోగం సంపాదించుకుంటానని ధీమా ఏర్పడింది.

పోలు రమేశ్, ములుగు

ఎస్ఎంఎస్ ద్వారా సమాచారమివ్వాలి

ఎంప్లాయిమెంట్ కార్డుల పునరుద్ధరణకు ప్రభుత్వం మంచి అవకాశం కల్పించింది. 17 సంవత్సరాల వరకు వెసులుబాటు ఇవ్వడం ఆనందదాయం. తాను ఎంఎస్సీ బాటనీ పూర్తి చేశాను. ఎంప్లాయియెమెంట్ కార్డు తీసుకున్నాను. కానీ రెన్యువల్ చేయడం మరిచిపోవడంతో గత సంవత్సరం ల్యాప్స్ అయింది. ఇప్పుడు ఈ అవకాశం కల్పించడం సంతోషమే గాని ఉద్యోగ సమాచారాన్ని కూడా ఎస్ఎంఎస్ ద్వారా పంపాలి.

అనిల్‌కుమార్, నిరుద్యోగ అభ్యర్థి, చెన్నారావుపేట

మాకెంతో ఉపయోగం

లాప్స్ అయిన ఎంప్లాయిమెంట్ కార్డుల రెన్యువల్‌కు అవకాశం కల్పించడం వల్ల మాకెంతో ఉపయోగపడుతోంది. ఇంటర్వ్యూల్లో పాల్గొనడానికి పాత సీనియారిటీ వర్తించడంతో ఆనందంగా ఉంది. డిగ్రీ చదివిన తాను ఎంప్లాయిమెంటు కార్డు తీసినప్పటికీ సకాలంలో రెన్యువల్ చేయించుకోలేపోయాను. ఇప్పుడు ఈ అవకాశం ఇచ్చిన ప్రభుత్వానికి, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు.

కీర్తి సుష్మ, నర్సంపేట



అర్చక సమాఖ్య డైరీని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

‘సమాఖ్య’ డైరీని ఆవిష్కరించిన సీఎం కేసీఆర్

వరంగల్ కల్చరల్, జనవరి 01: తెలంగాణ అర్చక సమాఖ్య ఆధ్వర్యంలో రూపొందించిన డైరీని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం హైదరాబాద్ ప్రగతి భవన్‌లో అర్చక సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో ప్రతినిధులు సీఎం కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీఎం కేసీఆర్ అర్చక సమాఖ్య డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపేంద్రశర్మ సీఎంకు వినతి పత్రం అందచేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు 557ను అనుసరించి కొంతమంది అర్చక ఉద్యోగులందరికీ 2015 పీఆర్సీ ప్రకారం వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నమని తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు గంగు ఉపేంద్ర శర్మ తెలిపారు. సీఎంను కలిసిన వారిలో సమాఖ్య గౌరవాధ్యక్షడు భాస్కరభట్ల రామశర్మ, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు గట్టు శ్రీనివాసాచార్యులు, రాజేశ్వర శర్మ, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్‌సంజీవరావు పాల్గొన్నారు.

కేసీఆర్ ‘ప్రగతిప్రాంగణం’ పుస్తకం ఆవిష్కరణ

సుబేదారి, జనవరి 01: బ్లెడ్ విన్నర్ ఎంప్లాయిస్ అసోసియోషన్ అధ్యక్షుడు మీ మాహార్షి రచించిన ‘కేసీఆర్ ప్రగతి ప్రాంగణం’ పుస్తకాన్ని సోమవారం ఆర్టీసీ ఆర్ఎం తోట సూర్యకిరణ్ ఆవిష్కరించారు. హన్మకొండ బస్‌స్టేషన్ ఆర్ఎం కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్ఎం మాట్లాడుతూ ఆర్టీసీలో కండక్టర్‌గా పనిచేస్తున్న మహార్షి ‘కేసీఆర్ ప్రగతి ప్రాంగణం’ పుస్తకాన్ని రాయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డివిజన్ మేనేజర్ రాములు, పివో చంద్రయ్యా, రచయిత మహార్షి, తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న యాదవ సంఘం నాయకులు

యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

మడికొండ, జనవరి 01: కాజీపేట సోమిడిలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సంఘం అధ్యక్షుడు కాయిత బాలరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి గౌరవ అధ్యక్షుడు కాయిత జంగం చేరాలు హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాయిత పరుశరాములు, సకినాల మల్లయ్యా, చేరాలు, రాజ్‌కుమార్, కల్యాణ్‌కుమార్, యాదగిరి, నాగరాజు, సారంగపాణి, పాల్గొన్నారు.

రవికుమార్‌కు మున్నూరుకాపు సంఘం సన్మానం

న్యూశాయంపేట, జనవరి01: తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం వరంగల్ అర్బన్ జిల్లా ఇన్‌చార్జీ కనుకుంట్ల రవికుమార్‌ను సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సన్మానించారు. వరంగల్ జిల్లాలో రవికుమార్ మున్నూరుకాపు సంక్షేమానికి చేస్తున్న కృషిని గుర్తించి సన్మానించినట్లు మున్నూరుకాపు పత్రికా ఎడిటర్ కోలా జనార్దన్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ శాసన మండలి చైర్మన్ నేతి విద్యాసాగర్, వేములవాడ మున్నూరుకాపు సత్రం చైర్మన్ కొండ దేవయ్యా, తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి అరుణ్‌కుమార్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న మున్నూరుకాపు సంఘం నాయకులు

కేయూ హ్యాండ్‌బాల్ మహిళా జట్టు

హన్మకొండ, నమస్తే తెలంగాణ: కేయూ ఇంటర్ జోనల్ ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్‌బాల్ మహిళా జట్టును సోమవారం ప్రకటించారు. జట్టుకు వసంత, శ్రీలక్ష్మి, అర్చన, ప్రతిమ, శిరీష, నీరజ, సంధ్యరాణి, శ్రీలత, సౌజన్య, స్నేహ, నయిమిషా, సుమశ్రీ, సువర్ణ, మాధవి, అనూష, సంధ్యలను ఎంపిక చేశారు. సీకేఎం కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బీ రమేశ్ కోచ్‌కం మేనేజర్‌గా వ్యవహరించనున్నారు. ఈ నెల 4నుంచి 8వ తేదీ వరకు లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ జలందర్‌లో ఈ పోటీలు జరుగనున్నట్లు కోచ్ రమేశ్ తెలిపారు.



ఎంపికైన కేయూ హ్యాండ్‌బాల్ మహిళా జట్టు

హెడ్‌కానిస్టేబుల్‌కు తీవ్రగాయాలు



తీవ్రంగా గాయపడిన విజయ్

మడికొండ: రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన కాజీపేట వద్ద ఫాతిమా బ్రిడ్జిపై సోమవారం జరిగింది. కాజీపేట ఎస్సై సాంబమూర్తి కథనం ప్రకారం.. నగరంలోని శివనగర్ కాపువాడకు చెందిన బొడ్డు విజయ్‌కుమార్ జనగా జిల్లా నర్మెట పోలీస్‌స్టేషన్‌లో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం నర్మెట నుంచి కాపువాడకు ద్విచక్రవాహనంపై వస్తున్నాడు. ఈ క్రమంలో ఫాతిమాబ్రిడ్జిపై బైక్ అదుపుతప్పడంతో పుట్‌పాత్‌ను ఢీకొట్టాడు. దీంతో అతడి తలకు తీవ్రగాయాలకు కావడంతో పోలీసులు దవాఖానకు తరలించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కమలాపూర్ : మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన చెరిపెల్లి రాజయ్య (50) అనే వ్యక్తి వరంగల్ ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఎస్సై నాగబాబు కథనం ప్రకారం.. కూలీ పని చేస్తూ జీవనం కొనసాగించే రాజయ్య ఏడాది క్రితం కూతురు వివాహానికి తెచ్చిన అప్పులు తీవ్రతరం కావడంతో అదివారం రాత్రి ఇంట్లో పురుగుల మందు తాగాడు. గమనించిన భార్య 108వాహనంలో ఎంజీఎం తీసుకువెళ్లింది. చికిత్స పొందుతూ సోమంవారం ఉదయం మృతి చెందినట్లు చెప్పారు. మృతుడి భార్య స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వివరించారు.

భార్యతో గొడవపడి భర్త ఆత్మహత్య..!

ఎంజీఎం : తాగిన మైకంలో భార్యతో గొడవపడిన ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనిగరం గ్రామంలో చోటుచేసుకుంది. ఎంజీఎం ఔట్ పోస్టు పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన చెరిపెల్లి రాజయ్య (45) ఆదివారం మద్యం తాగి ఇంటికి వచ్చి భార్యతో గొడవపడ్డాడు. తర్వాత అదే రోజు రాత్రి రాజయ్య పురుగుల మందు తాగడంతో అతడ్ని ఎంజీఎం దవాఖానలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కరంట్‌షాక్‌తో కౌలు రైతు మృతి

కమలాపూర్ : మండలంలోని గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన చెన్నపల్లి సాంబయ్య (46) అనే కౌలు రైతు సోమవారం కరంట్ షాక్‌కు గురై మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం.. సాంబయ్య నారుమడికి నీళ్లు పెట్టేందుకు వ్యవసాయబావి వద్దకు వెళ్లాడు. కరెంట్ సరఫరా కాకపోవడంతో మరమ్మతు చేస్తుండగా కరెంట్‌షాక్ వచ్చింది. దీంతో సాంబయ్యను పరకాల ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు.



మృతి చెందిన చిన్నపల్లి సాంబయ్య

దూసుకుపోతున్న 'గులాబీ'

- ఇంటింటి ప్రచారంలో ముందడుగు
- 44వ డివిజన్ ఉపఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న టీఆర్ఎస్
- కాంగ్రెస్, టీడీపీ, వైసీపీల మద్దతు కూడగట్టిన ఎమ్మెల్యే దాస్యం
- ఒంటరైన బీజేపీ..?

(వరంగల్ ప్రధాన ప్రతినిధి-నమస్తే తెలంగాణ)

ఎన్నిక ఏదైనా గెలుపు టీఆర్ఎస్‌దే అన్న మంత్రం మరోసారి రుజువు కాబోతుందా..? అంటే అవుననే అంటున్నాయి టీఆర్ఎస్ వర్గాలు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్ స్థానానికి జరిగే ఉపఎన్నిక ప్రచారం జోరందుకున్నది. కార్పొరేటర్‌గా పదవిలో ఉండగా దారుణ హత్యకు గురైన అనిశెట్టి మురళి స్థానానికి ఈనెల 9న ఎన్నికలు జరుగబోతున్న విషయం తెలిసిందే. అనిశెట్టి మురళి హత్య సందర్భంగా అన్ని పార్టీలు ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రకటించినట్టుగానే బీజేపీ మినహా అన్ని రాజకీయ పార్టీలు ఈ ఎన్నికల్లో అనిశెట్టి మురళి కుటుంబానికి బాసటగా ఉండేందుకు బరిలో తమ అభ్యర్థుల్ని నిలపలేదు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగానే టీఆర్ఎస్ అభ్యర్థిగా అనిశెట్టి మురళి భార్య అనిశెట్టి సరితను బరిలో దింపారు. టీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, నగర మేయర్ నన్నపునేని నరేందర్, కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ కే వాసుదేవరెడ్డి, కార్పొరేటర్లు, టీఆర్ఎస్ నేతల సమక్షంలో డివిజన్ నాయకులు, ప్రజల మనోభావాలకు అనుగుణంగా అభ్యర్థిని ప్రకటించారు. ప్రకటించిన రోజే వ్యూహాత్మకంగా అన్ని పార్టీల మద్దతును టీఆర్ఎస్ పార్టీ కోరింది. కాంగ్రెస్, బీజేపీ అధ్యక్షులు సహా పార్టీల ముఖ్యనేతల ఇళ్లకు వెళ్లి అధికార పార్టీ హంగు అర్భాటాలను పక్కనపెట్టి ఏకగ్రీవానికి సహకరించాలని విజ్ఞప్తి చేసింది. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి, నగరాధ్యక్షుడు కట్ల శ్రీనివాసరావు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, బీజేపీ అర్బన్ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, మాజీ మేయర్ డాక్టర్ టీ రాజేశ్వరర్‌రావును సహా పార్టీ ముఖ్యనేతల్ని కలిసి ఏకగ్రీవానికి సహకరించాలని కోరింది. అంతేకాకుండా ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు డాక్టర్ జీ లక్ష్మణ్‌ను సైతం కలుసుకున్నప్పుడు ఆయన సానుకూలంగా స్పందించి, మానవథా ధృక్పతంతో ఆలోచిస్తామని హామీ కూడా ఇచ్చారు. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్, టీడీపీలు తమ అభ్యర్థిని బరిలో నిలపడం లేదని ప్రకటించడంతోపాటు, బరిలో నిలిపిన టీఆర్ఎస్ అభ్యర్థికి తమ సంపూర్ణ మద్దతు ఇస్తామని బాహాటంగా ప్రకటించాయి. కానీ బీజేపీ మాత్రం టీఆర్ఎస్ పార్టీ చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చి అనిశెట్టి సరితపై పోటీకి దిగుతామని ప్రకటించి నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.



ప్రచారంలో ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ (ఫైల్)

ఉపసంహరించుకున్న స్వతంత్రులు

మరోవైపు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు వేసిన ముగ్గురు తాము బరిలో నుంచి తప్పుకుంటూ తమతమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతోపాటు టీఆర్ఎస్ అభ్యర్థి అనిశెట్టి సరితకు మద్దతు ప్రకటించారు.

ప్రచారంలో టీఆర్ఎస్ తలమునకలు

టీఆర్ఎస్ పార్టీ నామినేషన్ వేసిన రోజే తన సత్తా చాటుకుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతోన్నాయి. 44వ డివిజన్‌కు చెందిన వారితోనే భారీ ర్యాలీని నిర్వహించి ప్రజల మద్దతును కూడగట్టింది. దాంతోపాటు కార్పొరేటర్లు, టీఆర్ఎస్ నాయకులు డివిజన్ అంతా కలియతిరుగుతూ ప్రజల మద్దతును కూడగట్టే ప్రయత్నంలో తలమునకలయ్యారు. ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ ఈ ఎన్నికలు తన ఎన్నికలా అన్నంత శ్రద్ధతో ఇళ్లిల్లూ అభ్యర్థి అనిశెట్టి సరిత వెంట కలియదిరుగుతున్నారు. ఆయనతోపాటు నగర మేయర్ నన్నపునేని నరేందర్ విస్తృతంగా పర్యటిస్తున్నారు. మరోవైపు బీజేపీ నుంచి బరిలో ఉన్న కొలను సంతోష్‌రెడ్డికి పార్టీలో ఉన్న వైరుధ్యాలు ఏ మేరకు సఫలం అవుతాయో అన్న అనుమానం వ్యక్తం చేస్తోన్నట్టుగానే పరిస్థితులు నెలకొన్నాయి. ఇద్దరు అభ్యర్థులే రంగంలో ఉండటం ఆసక్తి నెలకొన్నది. లోపాయికారిగా కాంగ్రెస్ మద్దతును సొంతం చేసుకోవాలని బీజేపీ నేతలు చేస్తోన్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని బరిలో నిలపలేదంటేనే అనిశెట్టి సరితకు మద్దతు ఇచ్చినట్టు, బయటొక మాట లోపలొక మాట తమ విధానం కాదని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బీజేపీ చేసిన ప్రతిపాదనను తిప్పికొట్టినట్టు డివిజన్‌లో జోరుగా ప్రచారం సాగుతోంది. మొత్తంగా ఎన్నిక ఏదైనా టీఆర్ఎస్‌నే విజయం వరిస్తోందని టీఆర్ఎస్ శ్రేణులు విశ్వాసంతో ఉన్నా ప్రచారపర్వాన్ని తమదైన శైలిలో నిర్వహిస్తున్నారు. ఇక బీజేపీ ఆశలు, వ్యూహాలు, ఎత్తుగడలు, లోపాయికారి ఒప్పందాలు ఏమేరకు సఫలం అవుతాయో, తమ పార్టీలోని శ్రేణులు ఎంత వరకు సహకరిస్తారోనని ఆ పార్టీ అభ్యర్థి బయటికి గంభీర ప్రకటనలు చేసినా లోన మాత్రం ఆందోళన నెలకొనడం గమనార్హం.



సర్కార్ హాస్టళ్లకు కొత్తవాడ బెడ్‌షీట్స్..

టీఎస్ టెస్కో ద్వారా కొనుగోళ్లు

పోచమ్మమైదాన్, జనవరి 01: వరంగల్ కొత్తవాడ చేనేత సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం చేయూతనిస్తోంది. చేనేత కార్మికులు తయారు చేసిన బెడ్‌షీట్స్, కార్పెట్స్‌కు డిమాండ్ పెరిగింది. ఈ ఏడాది చలికాలంలో ప్రభుత్వ హాస్టళ్లలోని విద్యార్థులకు అవసరమైన బెడ్‌షీట్లను టీఎస్ టెస్కో అధికారులు కొనుగోలుకు ఆర్డర్ ఇచ్చారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ చొరవతో అధికారులు ముందుకు వచ్చి దాదాపు కోటిన్నర వ్యయమయ్యే బెడ్‌షీట్లను కొనుగోలు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో కొత్తవాడ పరిధిలోని ఉన్న దాదాపు 12 చేనేత సహకార సంఘాల ఉత్పత్తుల కొనుగోలు కోసం ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో సదరు సంఘాలు బెడ్‌షిట్లను కట్టలు కట్టి పంపించే ఏర్పాట్లు చేస్తున్నారు. బెడ్‌షీట్లను ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో సర్కార్ కొనుగోలు చేయడంపై వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వీటిని తెలంగాణ వ్యాప్తంగా ఉన్న జిల్లాల్లోని ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, గురుకులాల హాస్టళ్ల విద్యార్థులకు అందజేయనున్నారు. అలాగే రానున్న కాలంలో మరో కోటిన్నర వ్యయంతో హాస్టళ్ల విద్యార్థులకు కార్పెట్స్ కొనుగోలు కోసం టెస్కో అధికారులు ఆర్డర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కాగా గత ఏడాది జూలైలో కూడా రూ.90లక్షల వ్యయంతో టెస్కో అధికారులు కొనుగోలు చేశారు. దీంతో చేనేత సహకార సంఘాలు ఉత్పత్తి చేసిన బెడ్‌షీట్స్, కార్పెట్స్ కొనుగోలు చేయడంతో సంఘాలు ఆర్థికంగా నిలకదొక్కుకునే అవకాశం ఏర్పడుతుంది.

ఇక స్వచ్ఛ సర్వేక్షన్ దిశగా..

- రెండోవారంలో కేంద్ర బృందం రాక
- స్వచ్ఛతవైపు గ్రేటర్ అడుగులు

మొన్నటి వరకు ఓడీఎఫ్ సాధనకు శ్రమించిన అధికారులు ఇప్పుడు స్వచ్ఛ సర్వేక్షన్‌లో మెరుగైన ర్యాంకు సాధించేందుకు కృషి చేస్తున్నారు. గత సంవత్సరం 28వ ర్యాంకుతో సరిపెట్టుకున్న నగరానికి ఈయేడాది ర్యాంకింగ్స్‌లో టాప్‌లో నిలిపేందుకు శ్రమిస్తున్నారు. పారిశుధ్యం, చెత్తసేకరణ వంటివాటి ఆధారంగా ర్యాంకు ప్రకటించనున్న నేపథ్యంలో పారిశుధ్యం పాటించేందుకు స్వచ్ఛదూతలను ఇంటింటికీ పంపి అవగాహన కల్పిస్తున్నారు.

వరంగల్,నమస్తేతెలంగాణ : వరంగల్‌ను ఓడీఎఫ్ నగరంగా ప్రకటించిన గ్రేటర్ అధికారులు ఇప్పుడు స్వచ్ఛత వైపు దృష్టిసారించారు. వారంరోజుల క్రితం ఓడీఎఫ్‌పై కేంద్ర బృందం నగరంలో పర్యటించిన విషయం తెలిసిందే. అతి త్వరలోనే వరంగల్ నగరాన్ని కేంద్రప్రభుత్వం ఓడీఎఫ్ నగరంగా అధికారికంగా ప్రకటించనుంది. అయితే స్వచ్ఛ సర్వేక్షన్- 18 పోటీల్లో ఉత్తమ ర్యాంకు కోసం గ్రేటర్ అధికారులు అడుగులు వేస్తున్నారు. మొన్నటి వరకు నగరంలో ఓడీఎఫ్ సాధనకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను ఉద్యమంలా చేపట్టి ఓడీఎఫ్‌ను సాధించారు. అయితే జనవరి రెండోవారంలో స్వచ్ఛ సర్వేక్షన్‌కు చెందిన కేంద్రబృందం నగరానికి రానుంది. గత ఏడాది స్వచ్ఛ సర్వేక్షన్‌లో 28వ ర్యాంకు సాధించిన నేపథ్యంలో దాని కంటే మెరుగైన ర్యాంకు కోసం అధికారులు శ్రమిస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లోని అన్ని విభాగాల్లో వందశాతం మార్కులు సాధించేలా చర్యలు తీసుకుంటున్నారు.

స్వచ్ఛత వైపు గ్రేటర్

స్వచ్ఛ సర్వేక్షన్‌లో టాప్ ర్యాంకే లక్ష్యంగా గ్రేటర్ అధికారులు దృష్టి సారిస్తున్నారు. ఇందుకు పారిశుధ్య వ్యవస్థలో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. నగరానికి ఇప్పటికే 30 స్వచ్ఛ ఆటోలు వచ్చాయి. మరో 200 స్వచ్ఛ ఆటోలు త్వరలోనే రాబోతున్నాయి. దీనికి తోడు మరో 15 రోజుల్లో కేంద్ర బృందం స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. స్వచ్ఛత యాప్ డౌన్‌లోడ్, ఇంటింటి చెత్త సేకరణ లాంటివి ప్రత్యేక విభాగాలుగా ఉన్నాయి. ఆయా కేటగిరిల్లో వచ్చే మార్కుల ఆధారంగా ర్యాంకు కేటాయించనున్నారు. గత పోటీలో మేయర్ నన్నపునేని నరేందర్ ప్రత్యేక శ్రద్ధ చూపడంతో స్వచ్ఛత యాప్ డౌన్‌లోడ్ కేటగిరిలో దేశంలో రెండో ర్యాంకును సాధించింది. దీంతో స్వచ్ఛ సర్వేక్షన్‌లో గత ఏడాది 28వ ర్యాంకు వచ్చింది. అయితే ఈసారి మెరుగైన ర్యాంకు కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నారు. అధికారులు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నారు. మహిళా సంఘాల సభ్యులతో సమావేశాలు నిర్వహించి చైతన్య పరుస్తున్నారు. అలాగే 120 మంది స్వచ్ఛ దూతలను నియమించి ఇంటింటికి స్వచ్ఛ సర్వేక్షన్‌పై అవగాహన కల్పించేందుకు శ్రమిస్తున్నారు. మార్కెట్లలో స్వచ్ఛత పాటించాలని వారితో రెండురోజులుగా ఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి సమావేశాలు నిర్వహించారు. తడి, పొడి చెత్తలను వేర్వేరుగా ఇచ్చే విధంగా స్వచ్ఛ దూతలు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటికే గ్రేటర్‌లో 5 లక్షల చెత్త బుట్టలను ఇంటింటికీ పంపిణీ చేశారు. కేంద్ర బృందం వచ్చే వరకు నగరంలో స్వచ్ఛ వాతవరణం నిర్మించే దిశలో గ్రేటర్ అధికారులు కృషి చేస్తున్నారు.

క్షేత్రస్థాయి పరిశీలన..

జనవరి రెండో వారంలో స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా కేంద్ర బృందం నగరానికి రాబోతోంది. వారు మూడు రోజుల పాటు నగరంలో క్షేత్రస్థాయి పరిశీలన చేయనున్నారు. మార్కెట్‌లు, హోటల్స్, నగర రహదారులు, కాలనీలు, మురికివాడలు పరిశీలించనున్నారు. దీంతో పాటు స్వచ్ఛ సర్వేక్షన్ పోటీలోని వివిధ విభాగాలలో పరిశీలించనున్నారు. స్వచ్ఛత యాప్, సిటీజన్ ఫీడ్ బ్యాక్ కేటగిరీలతో పాటు స్వచ్ఛ సర్వేక్షన్ డాక్యుమెంట్‌లను పరిశీలించనున్నారు. దీంతో గ్రేటర్ అధికారులు గత రెండుసార్లు స్వచ్ఛ సర్వేక్షన్ పోటీల్లో పాల్గొన్న అనుభవంతో పక్కాగా గ్రేటర్‌లో స్వచ్ఛత వైపు దృష్టి సారిస్తున్నారు. అధికారుల శ్రమకు తోడు ప్రజల భాగస్వామ్యం తోడైతే గ్రేటర్ వరంగల్‌కు స్వచ్ఛ సర్వేక్షన్‌లో టాప్ ర్యాంకు ఖాయంగా కనిపిస్తోంది.



నగరంలో నయా వేడుకలు

నగరవాసులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేకులు కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆలయాల్లో, ప్రార్థనమందిరాల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేశారు. మరోవైపు కొందరు అనాథాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరంలో జరిగిన నూతన సంవత్సర వేడుకలను ఓ పరిశీలిద్దాం.

కమిషనరేట్‌లో..

నయీంనగర్: ఆంగ్ల సంవత్సర వేడుకలను పురస్కరించుకొని కమిషనరేట్‌లోని పోలీస్ అధికారులు సోమవారం మర్యాదపూర్వకంగా సీపీని కలిశారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా అధికారులు అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో డీసీపీలు వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, డీసీపీలు, ఏసీపీలు,ఇన్‌స్పెక్టర్లు,ఆర్ఐలు, ఆర్ఎస్సైలు పాల్గొన్నారు.

సెంట్రల్ జైలులో..

నయీంనగర్: వరంగల్ సెంట్రల్ జైలులో సోమవారం న్యూఇయర్ వేడుకలను ఖైదీల మధ్య ఘనంగా నిర్వహించారు. జైలు సూపరింటెండెంట్ మురళిబాబు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఖైదీలు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు చెప్పుకొని జీవితంలో మళ్లీ తప్పులు చేయబోమని, బంగారు తెలంగాణలో భాగస్వాములౌతామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉప పర్యవేక్షణ అధికారి జీఎం శ్రీనివాస్, జైలర్లు నిరంజన్‌రెడ్డి, నరసింహస్వామి, సక్రు, అరుణ్‌కుమార్, డిప్యూటీ జైలర్లు ఆర్ శ్రీనివాస్, ఏ శ్రీనివాస్, ఎం శ్రీధర్, కే శ్రీనివాస్ పాల్గొన్నారు.

చర్చిలో..

రెడ్డికాలనీ: 39వ డివిజన్ కంచరకుంటలోని ఇమ్మానియేల్ ఫుల్ గాస్పల్ చర్చిలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. వరంగల్ అర్బన్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ పొలమారి విజయ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాస్టర్ భాస్కర్, సంఘ పెద్దలు ప్రకాశ్, అరుణ, రాజేశ్వరి, రవి, ప్రశాంత్ పాల్గొన్నారు.

మైక్రోషారోనా ఎలివేటర్స్‌లో..

న్యూశాయంపేట : హన్మకొండ బాలసముద్రంలోని మై క్రోషారోనా ఎలివేటర్స్‌లో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎండీ మూర్తి కంపెనీ ప్రొప్రైటర్ జానకి, మేనేజర్ అన్వర్, డైరెక్టర్ దామోదర్, సంధ్యారాణి, రమేశ్, మహేశ్, ప్రశాంత్, గణపతి, వెంకట్, శ్రీధర్, రాజు, తిరుపతి పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో అన్నదానం

హన్మకొండ, నమస్తేతెలంగాణ: విద్యాఫౌండేషన్ ఆధ్వర్యంలో వడ్డేపల్లిలోని ఓయాసిస్ అనాథాశ్రమంలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమ విద్యార్థులు రాజు, రోహిత్, భరత్, శ్రీనివాస్, రాంబాబు పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని కేక్‌ను కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విద్యా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బిల్ల మహేందర్, సభ్యురాలు పద్మజ, ప్రధాన కార్యదర్శి నరేందర్, సురేష్, శంకర్, డా. సుజాత, ఉమాదేవి, రమాదేవి, డా. శ్రీనివాస్, కృష్ణ, ఉషారాణి, కార్తీకరాజు, రాజశేఖర్, స్వర్ణలత, కృష్ణవేణి, చలపతి, విజయ, ఆశ్రమ నిర్వాహకుడు ఒద్దిరాజు చంద్ర ప్రకాశ్ పాల్గొన్నారు.


కమిషనరేట్‌లో కేక్ కట్ చేస్తున్న సీపీ,అధికారులు


జేసీని కలిసిన టీఎన్జీవో నాయకులు

జేసీకి టీఎన్జీవో శుభాకాంక్షలు

అర్బన్ కలెక్టరేట్ :నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వరంగల్ అర్బన్ జిల్లా జాయింట్ కలెక్టర్‌ను ఆదివారం ఉద్యోగ సంఘాల నేతలు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జేసీని కలిసిన వారిలో ఉమ్మడి జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు కోలా రాజేష్ కుమార్ గౌడ్, ఉద్యోగ సంఘాల నాయకులు రత్నాకర్‌రెడ్డి, శ్యాంసుందర్, పుల్లూరి వేణుగోపాల్, కత్తి రమేష్, భూక్యారాము, హేమానాయక్, విజయలక్ష్మి, రాంకిషన్, తదితరులున్నారు.

సీపీకి రెడ్‌క్రాస్ సొసైటీ శుభాకాంక్షలు

నయీంనగర్ : వరంగల్ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబును సోమవారం రెడ్‌క్రాస్ సొసైటీ పాలకవర్గం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ టీషర్ట్, బ్యాడ్జ్ బహుకరించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి నాగయ్య, మేనేజింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ విజయ్ చందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, పాపిరెడ్డి,డాక్టర్ విజయలక్ష్మి, పెద్ది వెంకట్‌నారాయణగౌడ్, చెన్నమనేని జయశ్రీ,మేనేజర్ రవిందర్‌రావు పాల్గొన్నారు. మరోవైపు తెలంగాణ ఏకలవ్య, ఏరుకుల హక్కుల పరిరక్షణ సాధన సంఘం సభ్యులు సైతం సీపీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీపీని కలిసిన వారిలో విజయ్‌కుమార్,అంబి రాజేందర్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

కలిమాబాద్: ఫోర్టురోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. ఫోర్టురోడ్డులో బైక్, ఆటో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మహిళకు స్వల్ప గాయాలయ్యాయి. ఆటోడ్రైవర్ మద్యం మత్తులో ఉండటంతోనే ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు.

విద్యా కమిషన్ ఏర్పాటు చేయాలి

- ఫిబ్రవరిలో టీఎస్ యూటీఎఫ్ గ్రామీణ విద్యా సదస్సులు
- రాష్ట్ర అధ్యక్షుడు రాములు

హన్మకొండ, నమస్తేతెలంగాణ: దేశంలో అసమానతలు లేని విద్యా విధానం కోసం విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ .రాములు అన్నారు. టీఎస్ యూటీఎఫ్ వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాల సంయుక్త కార్యవర్గ సమావేశం హన్మకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాములు మాట్లాడుతూ ప్రజలు కోరుకున్న ప్రభుత్వ రంగ విద్యా విధానాన్ని కొనసాగించాలని, సమాంతరంగా ఇంగ్లీషు మీడియం అన్ని పాఠశాలలో ప్రారంభించాలని కోరారు. ఫిబ్రవరిలో గ్రామీణ విద్యా సదస్సులను నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. . విద్యాహక్కు చట్టంలో ప్రవేశ వయస్సును 3 సంవత్సరాలుగా సవరించాలని అన్నారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే సోమశేఖర్, సదానంద్, వెంకట్‌రెడ్డి, రవీందర్‌రాజు, విద్యాదేవి, అన్నాదేవి, కిరణ్‌కుమార్, సదాశివారెడ్డి, రఘుపతి, రాజేందర్, కళ, సమ్మక్క, దేవేందర్, శ్రీనివాస్, లింగారావు, ధావూ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు రాములు

మద్యం మత్తులో వ్యక్తి 'వీరంగం'

సిద్ధార్థనగర్, జనవరి 01: హన్మకొండ పోలీసు హెడ్ క్వార్టర్స్ ఎదుట న్యూశాయంపేటకు చెందిన వ్యక్తి మద్యం మత్తులో వీరంగం సృష్టించాడు. నడిరోడ్డుపై వాహనాలను ఆపుతూ నా ఇష్టం అన్నట్లుగా వ్యవహరించాడు. కాలినడకన పోయే వారిని కామెంట్స్ చేస్తూ వాహనాలకు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేశాడు.


వాహనానికి అడ్డంగా వెళ్తున్న మందుబాబు

టీఎన్జీవోస్ రూరల్ జిల్లా అధ్యక్షుడిగా రాంకిషన్



ఎంజీఎం : టీఎన్జీవోస్ రూరల్ జిల్లా అధ్యక్షుడిగా ఎంజీఎం దవాఖానలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న గజ్జెల రాంకిషన్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం జరిగిన సంఘం సమావేశంలో రూరల్ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాంకిషన్ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాంకిషన్ నియామకంపై ఎంజీఎం శాఖ అధ్యక్షుడు అడ్డంకి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వంశీధర్‌గౌడ్, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : స్నేహితులు, బంధువులను కలుసుకుంటారు. కొత్త స్నేహలు పరిచయాలు ఏర్పడతాయి. ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన కానీ, ప్రయాణం కానీ చేస్తారు. విదేశీ ప్రయాణంకు సంబంధించిన ఒక ముఖ్య సమాచారం తెలుస్తుంది. పనులు పూర్తిచేయగలుగుతారు. చర్చలు సఫలం అవుతాయి.

వృషభం : వాయిదా పడుతున్న పనులు పూర్తి చేయటానికి అనుకూల సమయం. పై అధికారులను కలవటానికి అలాగే ముఖ్యమైన ఒప్పందాలకు కూడా అనుకూలించే దినం. అనుకోని బహుమతులు కానీ, ప్రశంసలు కాని పొందుతారు. మిత్రులు, బంధువుల సహాయం అందుకుంటారు. అనుకోని వ్యక్తులను కలుసుకుంటారు.

మిథునం : రోజువారీ పనులనుంచి విశ్రాంతి కోరుకుంటారు. ఆధ్యాత్మిక విషయాలపై ఆసక్తి ఎక్కువగా చూపుతారు. గురువులను లేదా ఆధ్యాత్మిక వేత్తలను కలుస్తారు. ప్రయాణంలో అడ్డంకుల కారణంగా విసుగుకు లోనవుతారు. ఇంట్లోకి కొత్తవస్తువులు కొనటం కానీ, సర్దటం కానీ చేస్తారు. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పరీక్షలు రాస్తున్నవారు విజయం సాధిస్తారు.

కర్కాటకం : మానసికంగా కొంత ఆందోళనతో ఉంటారు. ఒక సంఘటన కారణంగా మీ మనసు చెదురుతుంది. ఆర్థిక నష్టం, కోపం, అనారోగ్యం, కలహాలు, ఆందోళన మొదలైన భయం ఈ రోజు సూచించబడ్డాయి. మీ ఆవేశాన్ని, కోపాన్ని అదుపులో ఉంచుకోవటం మంచిది. శివున్ని పూజించండి.

సింహం : ఇతరులతో సంబంధ, బాంధవ్యాలు పెంచుకోవటానికి, ఒప్పందాలను, అంగీకారాలను కుదుర్చుకోవటానికి అనుకూల దినం. మీ జీవిత భాగస్వామితో కలిసి ప్రయాణం చేస్తారు. మీ ప్రేమను, ఆప్యాయతను వ్యక్తం చేయటానికి అనువైన దినం. పిల్లల ఆరోగ్యం, విద్యా విషయంగా కొంత ఆందోళన చెందుతారు.

కన్య : వివాదాలు ముఖ్యంగా భూమి సం బంధ వివాదాలు పరిష్కరించుకోవటానికి అనుకూల దినం. మీ మాట నెగ్గుతుంది. అనుకూల ఫలితం పొందుతారు. ఆర్థిక లాభాలుంటాయి. జీవిత భాగస్వామి అనారోగ్యం కొంత ఆందోళనకు కారణమవుతుంది. గృహ, వాహన సంబంధ కొనుగోళ్లు చేస్తారు. వాయిదా పనులు పూర్తవుతాయి.

తుల : మీ పిల్లలతో ఆనందంగా గడుపుతారు. వారికి సంబంధించిన పనులు పూర్తి చేయగలుగుతారు. అలాగే మీ ప్రేమను మీరు ప్రేమించిన వ్యక్తికి చెప్పటానికి అనుకూల దినం. మానసికంగా ఉత్సాహంగా ఉన్నప్పటికీ, తెలియని చిన్న ఆందోళన మనసులో ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.

వృశ్చికం : ఈ రోజు ఇంట్లో ప్రశాంతంగా ఉండటానికి ఇష్టపడతారు. సెలవైనప్పటికీబయటకెళ్లటంకంటే ఇంట్లో కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు. గృహసంబంధ వ్యవహారాలకు అనుకూల దినం. ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. బంధువులను కలుసుకుంటారు. రావలసిన డబ్బు చేతికందుతుంది.

ధనుస్సు : చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. షాపింగ్ చేయటం కాని, మిత్రులను కలవటం కానీ చేస్తారు అలాగే వాహన కొనుగోలు కానీ, రిపేర్ చేయించటం కానీ చేస్తారు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవటం మంచిది. అత్యుత్సాహం కారణంగా అనుకోని గొడవల్లో ఇరుక్కునే అవకాశముంటుంది.

మకరం : ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పాతబాకీలువసూలయినప్పటికీ, అందుకు తగిన ఖర్చుపైన పడటంతో వచ్చిన డబ్బు వచ్చినట్లే పోతుంది. పెట్టుబడులకు, వ్యాపార లావాదేవీలకు అనువైన రోజు కాదు. ఇంటికి ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తారు. బంధువుల కారణంగా డబ్బు ఖర్చయ్యే అవకాశముంటుంది.

కుంభం : రుచికరమైన ఆహారం లభిస్తుంది. మిత్రులు, బంధువులతో కలిసి ఏదైనా శుభకార్యంలో పాల్గొంటారు. అనుకున్న పనులు ఎటువంటి ఆటంకం లేకుండా పూర్తి చేయగలుగుతారు. ఆర్థికంగా అనుకూలిస్తుంది. అనుకోని ధనలాభం కలుగుతుంది. కుటుంబ సభ్యుల సహాయసహకారాలు అందుకుంటారు.

మీనం : కొంత బద్ధకంగా గడుపుతారు. ఏ పని చేయటానికి ముందుకురారు. కుటుంబ సభ్యులు కోపానికి గురవుతారు. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మిత్రులతో కానీ, దగ్గరి బంధువులతో కాని వివాదం జరగటం లేదా వారు మిమ్మల్ని అపార్థం చేసుకోవటం జరగవచ్చు. భూ సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి






సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎంలు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సీఎంకు శుభాకాంక్షల వెల్లువ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రగతి భవన్‌లో సోమవారం పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును కలిశారు. పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.




మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి ..



సీఎంను కలిసిన మంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, ఖనిజ వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి, మిషన్ భగీరథ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు



నాగుర్ల వెంకటేశ్వర్లు



రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు



కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి



ప్రగతి భవన్‌లో అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్